నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ
1
శనివారం | మార్చి01, 2025 | www.navatelangana.com

టైలర్స్ డే వేడుకల్లో ఎమ్మెల్యే వీరేశం



నవతెలంగాణ-నకిరేకల్

నకిరేకల్ పట్టణంలో టైలర్స్ డే వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. మేరు కులస్తుల ఆధ్వర్యంలో స్థానిక మెయిన్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన జెండాను స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం ఆవిష్కరించారు. అనంతరం గుడిపాటి ఫంక్షన్ హాల్ లో టైలర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరై ఎమ్మెల్యే మాట్లాడారు. వాసవి కపుల్స్ క్లబ్ ఆధ్వర్యంలో టైలర్స్ ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మేరు కులస్తులు, టైలర్ షాప్ యజమానులు, కార్మిక నాయకులు పాల్గొన్నారు.

క్రెడిట్ కార్డ్ స్కామ్... తస్మాత్ జాగ్రత్త

- ఎస్పీ శరత్ చంద్ర పవార్

నవతెలంగాణ-నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి

మీ క్రెడిట్ కార్డ్ పరిమితిని పెంచడానికి మీకు ఫోన్ కాల్ ద్వారా లేదా ఎస్ఎంఎస్ వస్తున్నట్లయితే, అది సైబర్ మోసగాళ్ళ పని అయ్యి ఉంటుందని వారి పట్ల జాగ్రత్త ఉండాలని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఒక ప్రకటనలో తెలిపారు. క్రెడిట్ కార్డ్ పరిమితిని పెంచే ఆఫర్‌తో సైబర్ మోసగాళ్ళు బ్యాంక్ ఉద్యోగిగా నటిస్తూ మాట్లాడి మిమ్మలను నమ్మించి సి వి వి, ఓటిపి, ఇతర వివరాల వంటి తెలుసుకొని క్రెడిట్ కార్డ్ హోల్డర్ సున్నితమైన డేటాను పొంది మీ క్రెడిట్ కార్డు లో ఉన్న లిమిట్ ను ఖాళీ చేస్తారని అన్నారు.అటువంటి కాల్స్ వస్తే నమ్మకండి, ముఖ్యంగా మీ కార్డు, సి వి వి, నంబరు ఓటిపి వంటి వివరాలను ఎవ్వరికీ చెప్పవద్దని తెలిపారు. ఏలాంటి సంఘటనలు జరిగిన వెంటనే సైబర్ క్రైమ్‌ని www.cybercrime.gov.in నందు లేదా 1930 టోల్ ఫ్రీ నంబరు కు కాల్ చేసి రిపోర్ట్ చేయాలని సూచించారు.

అన్ని వర్గాల మేలు కోసమే కులగణన



- బీసీ కమిషన్ సభ్యులు సురేందర్

నవతెలంగాణ-మిర్యాలగూడ

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేసిన సమగ్ర కుటుంబ సర్వే కుల గణన వల్ల రానున్న కాలంలో అన్ని కులాలు, వర్గాలకు మేలు, న్యాయం జరగనున్నదని రాష్ట్ర వెనుకబడిన తరగతుల కమిషన్ సభ్యులు తిరుమలగిరి సురేందర్ అన్నారు. శుక్రవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర రానున్న గ్రామపంచాయతీ, ఎంపీటీసి, జడ్పీటీసి, మున్సిపల్ ఎన్నికలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు కులగణన దోహద పడుతుందని ఆయన తెలిపారు. కులగణన సర్వేలో వివరాలు సమర్పించని కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం ఆన్ లైన్ లో గాని ప్రత్యక్షంగా వివరాలు సమర్పించేందుకు ఈ నెల 14 నుండి 28వరకు అవకాశం కల్పించిందని తెలిపారు. బిసి కమిషన్ చైర్మన్ జిల్లా కేంద్రాలలో, సభ్యులు మున్సిపాలిటీలు, మండల పరిషత్ లలో సర్వే గురించి సమీక్షించారన్నారు.

మున్సిపాలిటీ, మండలం సర్వేపై సమీక్ష

మిర్యాలగూడ మున్సిపల్ సమావేశం హాలులో జరిగిన సమావేశంలో సమగ్ర కుటుంబ, కులగణనపై బిసి కమిషన్ సభ్యులు సురేందర్ మున్సిపల్, మండల పరిషత్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. మున్సిపాలిటీలో 48 వార్డుల్లో చేసిన సర్వే వివరాలను మున్సిపల్ కమిషనర్ ఎండీ.యూసుఫ్ నివేదించారు. అదేవిధంగా మండల పరిషత్ సర్వే నివేదికను ఎంపిడిఓ ఎం. శేషగిరిశర్మ వివరించారు. సర్వే ఫామ్స్ భద్ర పరిచినట్టు తెలిపారు. సర్వే వల్ల కులధృవీకరణ, రేషన్ కార్డుల, ఆధార్ కార్డులు, ఇతర ప్రభుత్వ సంక్షేమ పథకాలు సద్వినియోగం చేసుకునే అవకాశం ఉంటుందన్నారు. అనంతరం ఆయన్ను సురేందర్ ను జర్నలిస్టులు, బీసీ సంఘాల నాయకులు సన్మానించారు. ఈ సమావేశంలో నల్లగొండ జిల్లా ఇన్‌చార్జి డీబీసీడబ్ల్యూఓ ఎండి.ఖాజా అలీ, తహసీల్దార్ ఎస్.హరిబాబు, ఏబీసీడబ్ల్యూఓ ఎస్తేరు, మున్సిపల్ డిఇఇ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

అక్కనపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కలెక్టర్ తనిఖీ



- వైద్యాధికారికి షోకాస్ నోటీస్
- సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ కళాశాల ప్రిన్సిపాల్ పై ఆగ్రహం

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

మండలంలోని అక్కనపల్లి ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాన్ని శుక్రవారం జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం సిబ్బంది హాజరు రిజిస్టర్ ను, మందుల స్టాక్ రిజిస్టర్ ను పరిశీలించారు. వైద్యాధికారి డాక్టర్ వరూధిని ఎలాంటి ముందస్తు అనుమతి లేకుండా, సెలవు పెట్టకుండా విధులకు గైర్హాజరైనట్లు సిబ్బంది ద్వారా ఆమె నిర్ధారించుకున్నారు. ఆమెపై క్రమశిక్షణ చర్యలు ఎందుకు తీసుకోకూడదో రెండు రోజుల్లో వివరణ ఇవ్వాలని కోరుతూ జిల్లా కలెక్టర్ డాక్టర్ వరూధినికి షోకాజ్ నోటీసు జారీ చేశారు. పీహెచ్‌సీ సిబ్బందితో కలెక్టర్ మాట్లాడుతూ గర్భిణులు, చిన్నపిల్లలు, వృద్ధులు, తదితరులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. మందుల స్టాక్ రిజిస్టర్‌ను తనిఖీ సందర్భంగా ఎలాంటి మందులు ఇస్తున్నారని? చికిత్స ఎలా చేస్తున్నారని? స్టాఫ్ నర్స్, తదితరుల ద్వారా అడిగి తెలుసుకున్నారు. సమస్యాత్మక కేసులు వచ్చినట్లయితే జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ప్రధానాస్పత్రికి పంపించాలని సూచించారు.



ప్రిన్సిపాల్ పై ఆగ్రహం...

అనంతరం కలెక్టర్ మండల పరిధిలోని చిన్న నారాయణపురంలో ఉన్న తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ కళాశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు .కళాశాల హాస్టల్ కిచెన్ ను, స్టోర్‌ను, అలాగే వంట సరుకులు, కూరగాయలు, పప్పు దినుసులు అన్నిటిని పరిశీలించారు. వంటగది శుభ్రంగా లేకపోవడంపై ప్రిన్సిపాల్ పై ఆగ్రహం వ్యక్తం చేశారు. మరోసారి వంటగది అపరిశుభ్రంగా ఉన్నట్లయితే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనంతరం విద్యార్థులతో కలెక్టర్ మాట్లాడి ప్రశ్న, జవాబుల ద్వారా విద్య సామర్థ్యాలను పరిశీలించారు. విద్యార్థినులకు చాక్లెట్లను పంపిణీ చేశారు. తమ కళాశాల హాస్టల్‌కు పక్కా భవనాన్ని మంజూరు చేయాలని ప్రిన్సిపాల్, సిబ్బంది కలెక్టర్‌ను కోరగా పరిశీలిస్తామని తెలిపారు. ఆమె వెంట తహసీల్దార్ వెంకటేశ్వరరావు, తదితరులు ఉన్నారు.

రబీ ధాన్యం కొనుగోలులో రైతులకు అండగా ఉండాలి



- ఎమ్మెల్యే బీఎల్ ఆర్

నవతెలంగాణ-మిర్యాలగూడ

రబీ ధాన్యం కొనుగోలు విషయంలో మిల్లర్లు రైతులకు అండగా ఉండాలని ఎమ్మెల్యే బీఎల్ఆర్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని రైస్ మిల్లర్స్ అసోసియేషన్ నందు రైస్ మిల్స్ ఓనర్స్ తో రబీ ధాన్యం కొనుగోలు పై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొనుగోలు విషయంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కాకుండా ప్రతి ఒక్క రైస్ మిల్లర్ ధాన్యం కొనుగోలు చేయాలన్నారు. ప్రభుత్వ మద్దతు ధర కంటే తక్కువ ధరకు ధాన్యం కొనుగోలు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గతంలో జరిగిన పొరపాట్లను మరలా జరగకుండా రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో రైస్ మిల్లర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కర్నాటి రమేష్, అసోసియేషన్ అధ్యక్షులు గౌరు శ్రీనివాస్, వెంకట రమణ చౌదరి, సంతోష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

భూమిలేని పట్టణ పేదలకు..

ఇందిరమ్మ ఆత్మీయ భరోసా అమలు చేయాలి



నవతెలంగాణ-క్లాక్‌టవర్

రాష్ట్ర ప్రభుత్వం భూమిలేని గ్రామీణ పేదలకు ఇచ్చిన ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాన్ని పట్టణ పేదలకు వర్తింపచేయాలని సీపీఐ(ఎం) పట్టణ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం నలగొండ పట్టణ విలీన పంచాయతీలైన ఆర్జాలబావి, చర్లపల్లి ప్రాంతాలలో మార్చి 6న జరుగు పట్టణ పేదల సదస్సు కరపత్రాన్ని విడుదల చేసి ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం కోసం 6 గ్యారంటీల లో భాగంగా భూమిలేని పేద మహిళలకు సంవత్సరానికి సంవత్సరానికి 12 వేల రూపాయలు ఇస్తామని హామీ ఇచ్చి గ్రామీణ ప్రాంతాల్లో అమలు చేయడం జరుగుతుందని అన్నారు. భూమిలేని పేదలు గ్రామాల్లోనే పేదలు? పట్టణాల్లో ఉన్నవారు పేదలు కారాని ప్రశ్నించారు. పట్టణాల్లో నివాసం ఉంటూ భూమిలేని పేదలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం అమలు చేయాలని డిమాండ్ చేశారు. పట్టణంలోని విలీన పంచాయతీలు శివారు ప్రాంతాల్లో నివాసం ఉంటున్న భూమిలేని పేదలందరూ ఈ నెల 6న దొడ్డి కొమరయ్య భవన్లో జరిగే పట్టణ పేదల సదస్సుకు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ పట్టణ కమిటీ సభ్యులు గంజి నాగరాజు బత్తుల వెంకటేశం గౌరీదేవి మధుసూదన్ గంజి రాజేష్ సరస్వతి ప్రమీల రేణుక తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు ఇష్టపడి చదవాలి



నవతెలంగాణ-నకిరేకల్

విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలని టీఎస్ యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి యాట మధుసూదన్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక జిల్లా పరిషత్ పాఠశాల ఆవరణలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఈ నెల 2న పదవ తరగతి విద్యార్థులకు నిర్వహించే జిల్లా స్థాయి టాలెంట్ టెస్ట్ కరపత్రాన్ని విడుదల చేసి మాట్లాడుతూ విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం ఆందోళన నిర్వహించే ఎస్ఎఫ్ఐ పదోతరగతి విద్యార్థులకు కూడా ప్రతిభా పరీక్షలు నిర్వహించడం అభినందనీయమన్నారు. భవిష్యత్తులో జరిగే పదో తరగతి విద్యార్థుల కామన్ పరీక్షల్లో విద్యార్థులు ఎలాంటి ఆందోళనకు గురికాకుండా ధైర్యంతో పరీక్షలను రాసి ఉన్నత స్థానాలకు ఎదగాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సత్యవతి, రవీందర్, రామ కృష్ణ, శ్రీనివాస్ విద్యార్థులు పాల్గొన్నారు.

ఫిలిప్పీన్స్ దేశానికి బియ్యం ఎగుమతి



- బియ్యాన్ని పరిశీలించిన అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్

నవతెలంగాణ -హాలియా

రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందంలో భాగంగా ఫిలిప్పీన్స్ దేశానికి నల్లగొండ జిల్లా హాలియాలోని వజ్రతేజ రైస్ క్లస్టర్ ప్రైవేట్ లిమిటెడ్ నుండి బియ్యం ఎగుమతి చేస్తున్నట్లు జిల్లా ఆడిషనల్ కలెక్టర్ జె.శ్రీనివాస్ తెలిపారు. శుక్రవారం ఫిలిప్పీన్స్ దేశానికి ఎగుమతి చేస్తున్న బియ్యాన్ని అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 5 శాతం బ్రోకెన్ బియ్యాన్ని ఫిలిప్పీన్స్ దేశానికి ఒప్పందంలో భాగంగా ఆధునిక టెక్నాలజీ కలిగిన వజ్రతేజ మిల్లు నుంచి ఎగుమతి చేస్తున్నామని 2023-24 సంవత్సరంలో రబీ కింద మిల్లర్లకు 80,769 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని అందజేశామని అందులో భాగంగా 1906 ఏసీకేల సీఎంఆర్ బియ్యాన్ని డెలివరీ చేయాల్సి ఉండగా ఇప్పటి వరకు 1594 ఏసీకేల బియ్యాన్ని డెలివరీ చేశారన్నారు. ఇంకా 312 ఏసీకేల బియ్యాన్ని జిల్లాలోని మిల్లర్లు ఇంకా డెలివరీ చేయాల్సి ఉందన్నారు. మార్చి 17వ తేదీ లోపు ఆ బియ్యాన్ని డెలివరీ చేయాలని లేనట్లైయితే ఆ మిల్లర్లపై చర్యలు తప్పవన్నారు. అదే విధంగా 2024-25 ఖరీఫ్ బియ్యం డెలివరీ కూడా వేగవంతం చేయాలని ఆదేశించారు. ఆయన వెంట డీసీఎస్ఓ వెంకటేశ్వర్లు, డీఎం హరీష్, రైస్‌మిల్లర్స్ జిల్లా గౌరవ అధ్యక్షులు చిట్టిపోలు యాదగిరి, డీటీ ముక్తార్ ఉన్నారు.

జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారికి సన్మానం



నవతెలంగాణ-నకిరేకల్

జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ రమేష్ ను గోపాలమిత్ర సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం గోపాల మిత్రుల మర్యాదపూర్వకంగా కలిసి పూల బొకే అందజేసి, శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో గోపాల మిత్రుల సంఘం ఉమ్మడి నల్గొండ జిల్లా మాజీ అధ్యక్షులు రామకృష్ణారెడ్డి, రాష్ట్ర మాజీ అధ్యక్షులు నన్నే బోయిన సత్యనారాయణ యాదవ్, నల్లగొండ జిల్లా అధ్యక్షులు యల్లంల శంభులింగం యాదవ్, జిల్లా ఉపాధ్యక్షులు జేరిపోతుల యాదగిరి, జిల్లా ప్రధాన కార్యదర్శి కొప్పెర నాగయ్య, జిల్లా సహాయ కార్యదర్శి నూక మల్లేష్ యాదవ్, కార్యవర్గ సభ్యులు చెనగాని విజయ్ గౌడ్, దుగ్గేపల్లి సైదులు, గజలపురం శ్రీనివాస్, చెన్నాయ్ పాలెం అశోక్, ప్రభాకర్, విజయ్ సింహ, సందీప్, ఉపేందర్, పల్స మహేష్, దశరథ్, ఇనుపాముల బిక్షం, నడికుడ వెంకటేశ్వర్లు, పజ్జూర్ శీను, మల్లయ్య, వెంకట్ రెడ్డి పాల్గొన్నారు.

పెన్షన్ దారులకు ఆర్థిక నేరాలపై అవగాహన

నవతెలంగాణ-నకిరేకల్

రాష్ట్ర ప్రభుత్వం శాంతి ఉద్యోగుల సంఘం భవనంలో పెన్షన్ దారులకు అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కౌన్సిలర్ పేరిక ప్రవీణ్, సిఎఫ్ఎల్ కోఆర్డినేటర్ ఎం.మహేష్ కుమార్ మాట్లాడుతూ ఆర్థిక నేరాలు మోసాల నుండి ఏ విధంగా తప్పించుకోవాలో తెలియజేస్తూ బ్యాంకులు అందించే సహాయ సహకారాల గురించి వివరించారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్ష, కార్యదర్శులు వంటల రామలింగం, కందుల సోమయ్య, జిల్లా కార్యదర్శి భాదిని లింగయ్య, వీరమల్ల రవీందర్, పొతుల వెంకట్ నారాయణ, చిక్కు రవీందర్, కె.భిక్షం రెడ్డి పాల్గొన్నారు.

నేడు నల్లగొండకు
సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ రాక

- జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు పాలడుగు నాగార్జున

నవతెలంగాణ-క్లాక్‌టవర్

నేడు నల్లగొండ జిల్లాకేంద్రానికి సీపీఐ(ఎం) రాష్ట్ర నూతన కార్యదర్శి జాన్‌వెస్లీ రానున్నట్టు ఆ పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు పాలడుగు నాగార్జున శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా మర్రిగూడ బైపాస్ అంబేద్కర్ విగ్రహం దగ్గర నుండి సైకిల్ మోటార్స్ ర్యాలీ ఉదయం 10 గంటలకు ప్రారంభమవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి జిల్లా కమిటీ సభ్యులు, మండల కార్యదర్శులు, మండల కమిటీ సభ్యులు, శాఖ కార్యదర్శులు, ప్రజా సంఘాల జిల్లా కమిటీలు సభ్యులు, పట్టణంలోని వివిధ కార్మిక, యూనియన్ రంగాలకు చెందిన ముఖ్య కార్యకర్తలు హాజరవుతున్నారని తెలిపారు. పార్టీ కార్యాలయంలో 11.30 ప్రెస్‌మీట్ ఉంటుందని, తర్వాత కోటిరెడ్డి ఫంక్షన్ హల్ లో విస్తృత సమావేశం ఉంటుందని తెలిపారు. సీపీఐ(ఎం) జాతీయ మహాసభల ముసయిదా తీర్మానం, రాజకీయ తీర్మానం పైన చర్చ ఉంటుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జులకంటి రంగారెడ్డి, ,జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి పాల్గొంటారని తెలిపారు.



పౌష్టికాహారంపై అవగాహన అవసరం

- బాలల హక్కుల కమిషన్ సభ్యులు అంజన్ రావు

నవతెలంగాణ-మర్రిగూడ

పౌష్టికాహారం పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని,చిన్నారుల ఆరోగ్యవంతమైన ఎదుగుదలకు అదెంతో దోహదపడుతుందని రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ సభ్యులు అంజన్ రావు అన్నారు.శుక్రవారం మండలంలోని దామెర భీమనపల్లి గ్రామంలోని ఉన్నత పాఠశాల,ప్రైమరీ స్కూల్,అంగన్వాడీ కేంద్రాలను సందర్శించిన సందర్భంగా ఆయన మాట్లాడారు.ప్రభుత్వం అంగన్వాడి కేంద్రాలలో అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని గర్భిణీ స్త్రీలకు,చిన్నారుల తల్లిదండ్రులకు సూచించారు.బాలల హక్కులపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని,విద్యార్థి దశలోనే ఒక లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని ఆ దిశగా సాధన చేయాలని విద్యార్థులకు దిశా నిర్దేశం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా బాలల పరిరక్షణ సమితి చైర్మన్ చింత కృష్ణ,జిల్లా సంక్షేమ అధికారి కృష్ణవేణి,జిల్లా ప్రొటెక్షన్ ఆఫీసరు గణేష్,సీడీపీఓ సక్కుబాయ్,ఎంఈఓ శ్రీనివాస్, సూపర్వైజర్ యశోద,తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు



నవతెలంగాణ-నకిరేకల్

నకిరేకల్ పట్టణంలోని ఎస్వీఆర్ పాఠశాలలో శుక్రవారం జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు వివిధ రకాల ప్రాజెక్టులను, చార్టులను ప్రదర్శించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కన్నయ్య గౌడ్, అకాడమిక్ డైరెక్టర్ సుందరి శివరామకృష్ణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో : సమాజ వికాసంలో సైన్స్ తోడ్పాటు గొప్పదని ప్రముఖ వైద్యులు డాక్టర్ వై. మోహన్ రెడ్డి పేర్కొన్నారు. స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన జాతీయ సైన్స్ దినోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. సైన్స్ మానవాళికి చేస్తున్న మీరు ఎంతో ఘనమైందని అన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రధానాచార్యులు బెల్లి యాదయ్య, వైస్ ప్రిన్సిపాల్ నాగు, అధ్యాపకులు పాల్గొన్నారు.

గౌతమిస్కూల్‌లో: నకిరేకల్ పట్టణంలోని గౌతమి ఉన్నత పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థులు ప్రదర్శించిన ప్రయోగాలను 2, 3 వార్డుల కౌన్సిలర్లు రాచకొండ సునీల్ చింత స్వాతి త్రిమూర్తులు తిలకించి వాటి తయారీ విధానాన్ని తెలుసుకొని విద్యార్థుల ప్రతిభను కొనియాడారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ గునుగుంట్ల శంకర్, డైరెక్టర్ బాణాల రమాదేవి, సైన్స్ అధ్యాపకులు టీ.గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

చిట్యాల : జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా చిట్యాల మున్సిపాలిటీ కేంద్రంలోని ఆక్స్ ఫర్డ్ స్కూల్ లో శుక్రవారం సైన్స్ ఫెయిర్ నిర్వహించారు. అనేక రకాలైన సైన్స్ విజ్ఞాన ప్రయోగాలను ప్రదర్శించారు. సామాన్య, భౌతిక, రసాయన, జీవ, సాంఘీక శాస్త్రాలలో విద్యార్థులు తయారు చేసిన ప్రయోగాలు చూపరులను ఆకట్టుకున్నాయి. విద్యార్థులను ప్రోత్సహించిన ఉపాధ్యాయులను పాఠశాల ప్రిన్సిపాల్ పెద్ది నరేందర్ అభినందించారు. అంతకు ముందు భారత శాస్త్రవేత్త సి.వి. రామన్ చిత్రపటానికి పూల మాలను వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది పెద్ది పద్మ, డి స్వప్న, ఎస్ జ్యోతి, ఆసియా, నమ్ముల ఆనంద కుమార్, బి శ్రీనివాస్ రెడ్డి, బి కన్నయ్య, శమీమున్నీసా బేగం, ఎం ధనలక్ష్మి, పి స్వాతి, పి .రమాదేవి, ఎస్ .మాధవి, జుబేదా, కే మౌనిక, సీహెచ్ .ప్రసన్న, ఎస్ .కీర్తి, జే శ్రీనివాస్ ,తదితరులు పాల్గొన్నారు.



పెద్దవూర : ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం విద్యార్థి దశనుంచే విద్యార్థులకు నూతన ఆవిష్కరణల పట్ల ఆసక్తి పెంపోందించాలని ప్రదానోపాధ్యాయులు ఝాన్సీ అన్నారు. శుక్రవారం మండలం లోని చలకుర్తి జెడ్పీ హెచ్ ఎస్ ఉన్నత పాఠశాలలో సర్ సీవీ రామన్ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రీ ప్రైమరీ విద్యార్థుల నుంచి 10 వ తరగతి విద్యార్థుల వరకూ పాల్గొన్నారు. వారు తయారుచేసిన వివిధ రకాల ఆవిష్కరణలు అందరినీ ఆకట్టుకున్నాయి. విద్యార్థులు తయారుచేసిన వివిధ రకాల వర్క్ మోడల్స్‌ని, ప్రాజెక్టులను విద్యార్థుల తల్లిదండ్రులు తిలకించి సంతోషాన్ని వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఇంచార్జి ప్రిన్సిపాల్ సైదానాయక్, శోభారాణి, వెంకట రమణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



ముగిసిన తెలుగు రాష్ట్రాల స్థాయి మహిళా కబడ్డీ పోటీలు



- బహుమతులు అందజేసిన దాతలు

నవతెలంగాణ-పెద్దవూర

గుర్రంపోడ్ మండలం మొసంగి గ్రామంలో మహా శివరాత్రికి భక్తామార్కండేయ స్వామి జాతర సందర్భంగా తెలుగు రాష్ట్రాల స్థాయి మహిళా కబడ్డీ పోటీలు గత మూడు రోజుల పాటు ఫెడ్ లైట్ల వెలుతురులో హోరాహోరీ గా జరిగి శుక్రవారం ముగిసాయి.ఈ పోటీలకు రెండు తెలుగు రాష్ట్రాల నుంచి 25 టీములు పోటీలలో పాల్గొన్నాయి.ఈ పోటీలలో మొదటి బహుమతి విజయనగరం రూ.50,016,రెండవ బహుమతి నల్గొండ 40,000లు, మూడవ బహుమతి రంగారెడ్డి 30,000 లు, నాలుగవ బహుమతి చిత్తూరు 20,000 లు, ఐదవ బహుమతి శ్రీకాకుళం 15,000 లు, అరవ బహుమతి కృష్ణ 10,000 లు, కరీంనగర్ 6,000 లు, ఎనిమిదివ బహుమతి 5,000 లు జిల్లాల జట్లు గెలుపొందాయి. విజేతలకు దాతలు ప్రైజ్ మనీ బహుకరించారని ఆలయ చైర్మెన్ రేపాల శ్రీనివాసులు తెలిపారు.ఈ కార్యక్రమంలో నల్గొండ జిల్లా కబడ్డీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి గొట్టిపాటి కర్తయ్య,తెలంగాణ స్టేట్ ఆఫీసియల్స్ నిమ్మల లెనిన్ బాబు, యల్లయ్య, షహీద్, సైదులు, పరమేష్, క్రీడాకారులు, ప్రజలు పాల్గొన్నారు.

రూ.550 చెల్లిస్తే రూ.10 లక్షల బీమా

డివిజన్ సూపరింటెండెట్ వడ్లమూడి వెంకటేశ్వర్లు

నవతెలంగాణ-మిర్యాలగూడ

పోస్టల్ శాఖ రిలయన్స్ సంస్థ సంయుక్తంగా ప్రమాద బీమా సౌకర్యం కల్పిస్తున్నామని, ఏడాదికి రూ.550 ప్రీమియం చెల్లిస్తే అనుకోని సంఘటన జరిగి మరణిస్తే రూ.10లక్షల వరకు బీమా పొందవచ్చని పోస్టల్ శాఖ డివిజన్ సూపరింటెండెంట్ వడ్లమూడి వెంకటేశ్వర్లు తెలిపారు. శుక్రవారం స్థానిక పోస్ట్ ఆఫీస్ వద్ద ఏర్పాటు చేసిన ప్రత్యేక శిబిరాన్ని ఆయన సందర్శించి మాట్లాడారు. శాశ్వత అంగవైకల్యం అయిన ఈ బీమా సౌకర్యం వర్తిస్తుందన్నారు. లక్షలోపు నగదు రహిత వైద్య సేవలు పొందవచ్చు అని చెప్పారు. డివిజన్లో ఐదువేల పాలసీలను చేయాలని లక్ష్యం పెట్టుకున్నామని ఇప్పటివరకు 2వేల పాలసీలు చేశామని తెలిపారు. ఇలాంటి పాలసీలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ సూపర్డెంట్ రాజ నర్గా గౌడ్, పోస్టుమాస్టర్ ప్రతాప్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు మట్టిని వెంటనే తొలగించాలి



నవతెలంగాణ-మునగాల

సర్వీసు రోడ్లపై కుప్పలు తెప్పలుగా పేరుకు పోయిన మట్టి దిబ్బలను వెంటనే తొలగించాలని సామాజిక సేవా కార్యకర్త గంధం సైదులు కోరారు. శుక్రవారం మండల కేంద్రంలో సర్వీస్ రోడ్డుపై పేరుకు పోయిన మట్టిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ గత సంవత్సర కాలంగా స ర్వీస్ రోడ్డుపై ఉన్న మట్టిని, చెత్తను తొలగించక పోవడంతో వాహనాలు వెళ్ళే సమయంలో తీవ్రమైన దుమ్ము లేస్తుందన్నారు. దీంతో ఇంటి యజమానులు, షాపుల యజమానులు, రహదారిపై వెళ్లే వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఇటీవల కాలంలో జీఎంఆర్ సంస్థ కాంటాక్ట్ రద్దు కావటంతో ఈ పనులు ఎన్‌హెచ్ఏఐ పరిధిలోకి వెళ్లిందని గుర్తుచేశారు. ఈ విషయమై గతంలో పలుమార్లు అధికారుల దృష్టికి తెచ్చినా పట్టించుకోక పోవటం శోచనీయమన్నారు. వెంటనే ఎన్ హెచ్ఏ అధికారులు స్పందించి మట్టిని తొలగించే ప నులు చేపట్టాలని కోరారు. ప్రతి రోజు ట్యాంకర్ల ద్వారా నీటిని చల్లించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరించారు.

హైకోర్టు స్టాండింగ్ కౌన్సిల్ మెంబర్‌కు సన్మానం

నవతెలంగాణ-హుజూర్‌నగర్



హుజూర్నగర్‌లో సేవాలాల్ జయంతి కార్యక్రమానికి హాజరైన హైకోర్టు స్టాండింగ్ కౌన్సిల్ మెంబర్ డాక్టర్ భూక్యా కృష్ణ నాయక్ సేవాలాల్ ఉత్సవ కమిటీ శుక్రవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కృష్ణ నాయక్ మాట్లాడుతూ సేవాలాల్ ఆలోచన విధానాలకు అనుగుణంగా గిరిజన ప్రజలు నడుచుకోవాలని, గిరిజన ప్రజలు ఐక్యతతో ఉండాలని కోరారు. సేవాలాల్ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించిన ఉత్సవ కమిటీ సభ్యులకు అభినందించారు. ఈ కార్యక్రమంలో సేవాలాల్ ఉత్సవ కమిటీ కన్వీనర్ తులసిరామ్ నాయక్, భూక్యా మంజు నాయక్, గోపాల్ నాయక్, మోతిలాల్ నాయక్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తన్నీరు మల్లికార్జున్, నవీన్ నాయక్, అడ్వకేట్ బాలాజీ నాయక్, సుమన్ రూపవత్ కొండల్ నాయక్, ఉత్సవ కమిటీ సభ్యులు సభ్యులు, అన్ని పార్టీల నాయకులు పాల్గొన్నారు.

ఇంటర్ పరీక్షలు సజావుగా నిర్వహించాలి

- అవకతవకలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు
- ఇంటర్ బోర్డు డిప్యూటీ సెక్రెటరీ చకిలం హేమ చందర్, డీఐఈఓ భాను నాయక్

నవతెలంగాణ-సూర్యాపేట



మార్చి 5వ తేది నుంచి జరగనున్న ఇంటర్ పబ్లిక్ పరీక్షలకి సంబంధించి బోర్డు నిబంధనల మేరకు సజావుగా ఎలాంటి అవకతవకలకు, అక్రమాలకు తావు లేకుండా పకడిబందీగా నిర్వహించాలని ఇంటర్ బోర్డు డిప్యూటీ సెక్రెటరీ చకిలం హేమచందర్ అన్నారు. శుక్రవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చీఫ్ సూపరింటెండెంట్స్, శాఖాధికారులు, ఫ్లయింగ్ స్క్వాడ్స్,సిట్టింగ్ స్క్వాడ్,కస్టడీయన్లలతో జరిగిన ఒరియంటేషన్ ప్రోగ్రామ్‌లో ఆయన మాట్లాడారు. ఎలాంటి పేపర్ లీకేజీ లాంటివి జరిగిన, ప్రశ్న పత్రాలు జారీ చేయడంలో పొరపాట్లు జరిగితే బోర్డు నిబంధన మేరకు కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. డిఐఈ ఓ బానునాయక్ మాట్లాడుతూ మార్చ్ 5వ తారీఖు నుంచి జరగనున్న ఇంటర్ పబ్లిక్ పరీక్షలకుగాను జిల్లా మొత్తంలో 32 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వీటిలో 12 ప్రభుత్వ పరీక్ష కేంద్రాలున్నాయి, 20 ప్రయివేటు కళాశాలలో పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. జిల్లా వ్యాప్తంగా 16,948 మంది విద్యార్థులు ఇంటర్ పరీక్షలు రాయనున్నారు. వీరిలో జనరల్ మొదటి సంవత్సరం 6688 మంది, జనరల్ సెకండియర్ 6666 మంది, ఒకేషనల్ ఫస్ట్ ఇయర్ 1952, ఒకేషనల్ సెకండియర్ 1642 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారని వివరించారు. పరీక్షల పకడ్బందీ నిర్వాణ కోసం రెండు ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలను, రెండు సిట్టింగ్ స్క్వాడ్ బృందాలు, 32 మంది చీఫ్ సూపరింటెండెంట్స్, 32 మంది డిపార్ట్మెంటల్ ఆఫీసర్లను తోపాటు 850 మంది ఇన్విజిలేటర్లను నియమించామన్నారు. బోర్డు నిబంధనల మేరకు తొమ్మిది గంటల తర్వాత ఒక నిమిషం ఆలస్యమైనా విద్యార్థులను పరీక్షకు అనుమతించబడదన్నారు. డీఈసీ సభ్యులు జానపాటి కృష్ణయ్య,గుడిపాటి లక్ష్మయ్యలు మాట్లాడుతూ పరీక్షల నిర్వహణ సమయంలో 144 సెక్షన్ అమల్లో ఉంటుందన్నారు. సూర్యాపేట పట్టణంలో 13 పరీక్షా కేంద్రాలు,కోదాడ పట్టణంలో 8, హుజూర్నగర్లో 2, తుంగతుర్తిలో 2, నెమ్మికల్లో 1, మట్టంపల్లిలో 1, నడిగూడెంలో 2, తిరుమలగిరిలో 2, నేరేడుచర్లలో 1 మొత్తం 32 కేంద్రాల్లో పరీక్షలు జరుగు తాయన్నారు. సిఎస్‌డిఓలు విధి నిర్వహణలో క్రమశిక్షణతో ఉండాలని కోరారు. ఎలాంటి పొరపాట్లు జరిగిన పూర్తి బాధ్యత సంబంధిత అధికారులు వహించాల్సి వస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో డిస్టిక్ బల్క్ అధికారి విజయ నాయక్ సుర్యాపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ తిరుమల యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

గోదావరి జలాలను విడుదల చేసి పంటలను కాపాడాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి

నవతెలంగాణ-నూతనకల్



ఎస్సారెస్పీ కాలువల ద్వారా గోదావరి జలాల నీటి సామర్థ్యాన్ని పెంచి నీటిని విడుదల చేసి మండల పరిధిలో ఎండుతున్న పొలాలలో కాపాడాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్‌రెడ్డి ప్రజా ప్రతినిధులను, అధికారులను డిమాండ్ చేశారు. శుక్రవారం మండల పరిధిలోని చిల్పకుంట్లలో ఎండిపోయిన వరి పొలంలో పశువులు మేస్తున్న ప్రదేశాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తుంగతుర్తి శాసనసభ సభ్యులు, ఎస్సారెస్పీ సిబ్బంది నిర్లక్ష్యంతో గోదావరి జలాలు చివరి ఆయకట్టు వరకు అందటం లేదని విమర్శించారు. ఆరుకాలం కష్టపడి వరి పొలాన్ని సాగు చేసి పూర్తి పెట్టుబడి పెట్టి పొట్ట దశకు వచ్చేసరికి ఎండిపోవడంతో రైతులు తీవ్ర నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎండిన పొలానికి ఎకరాకు రూ.25 వేలు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం పెట్టుబడి సహాయాన్ని సాగుకు ముందే అందించేదని కాంగ్రెస్ ప్రభుత్వం పంట కాలం ముగిసిన కూడా పంట సహాయం రైతు భరోసా అందించక పోవడంతో రైతులు అప్పుల అప్పాలైతున్నారన్నారు. ఆరు గ్యారంటీలలో భాగంగా రైతు రుణమాఫీ, రైతు భరోసాలో ఏ ఒక్కటి కూడా రైతులకు పూర్తిస్థాయిలో అందలేదని విమర్శించారు. సన్న వరి ధాన్యంకు ప్రభుత్వం చెల్లిస్తానన్న రూ. 500 బోనస్ కూడా చివరి రైతుల వరకు అందలేదన్నారు. మిర్చి ధర క్వింటా రూ.25 వేల చొప్పున ప్రభుత్వం కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ సంక్షేమాల అమలుతీరు, నీటి విడుదలలో తెలంగాణ వ్యాప్తంగా రైతుల అయోమయంలో పడ్డారన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా నాయకులు కొలిశెట్టి యాదగిరిరావు, దండ వెంకట్ రెడ్డి, కాందాల శంకర్ రెడ్డి ,గ్రామ రైతులు కూసు సైదులు, గజ్జలశ్రీనివాస్ రెడ్డి ,నడిపిలింగయ్య ఉప్పుల పరమేష్ ,కట్ట లక్ష్మిరెడ్డి ,సామ వెంకటరెడ్డి, కట నర్సిరెడ్డి ,కూసు నవీన్ ,పులుసు జనార్ధన్ పాల్గొన్నారు.

పిల్లలమర్రిలో ఘనంగా రథోత్సవం

నవతెలంగాణ-సూర్యాపేట రూరల్



మున్సిపల్ పరిధిలోని పిల్లలమర్రిలో మహా శివరాత్రి వేడుకలలో భాగంగా రథోత్సవం ఘనంగా నిర్వహించారు. శుక్రవారం తెల్లారుజామున మహాదేవ నామేశ్వర స్వామి దేవాలయం నుండి ఏరకేశ్వర స్వామి దేవాలయం వరకు గ్రామ పురవీధుల్లో ఊరేగింపు చేశారు. ఆలయ అర్చకులు మునగలేటి సంతోష్ శర్మ సమక్షంలో జరిగిన ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటి చైర్మెన్ గవ్వ వెంకటకృష్ణరెడ్డి, డైరెక్టర్లు చిత్తలూరి సతీష్, చెరుకుపల్లి బుచ్చి రాములు, వల్లాల జానీ యాదవ్, నక్కల సైదులు, బట్టు నాగరాజు యాదవ్, చెరుకుపల్లి కృష్ణయ్య, మొగిలి ఎల్లయ్య, ఎర్రంశెట్టి వెంకటేష్, ఓబల్లోజు చంద్రశేఖర్, రాయల భారతమ్మ, చింత సునంద, షేక్ జానీ మియా గ్రామస్తులు, భక్తులు పాల్గొన్నారు.

నిజాన్ని నిగ్గు తెల్చేదే సైన్స్

- మండల విద్యాశాఖ అధికారి కాట్ల రవికుమార్

నవతెలంగాణ-మద్దిరాల

జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా శుక్రవారం మండలంలోని ముకు ందాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన సైన్స్ ఎగ్జిబిషన్ ను మండల విద్యాధికారి కాట్ల రవి కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రకృతిని గురించి మనిషికి మొదటి నుండి అనేక అనుమానాలు ఉండేవి అని వాటిని నివృత్తి చేస్తూ నిజాలను నిగ్గు తెల్చేది సైన్స్ అన్నారు. మానవుడి జీవితాన్ని సుఖమయం చేస్తూ అనేక ఆవిష్కరణలు వచ్చింది సైన్స్ నుండే అన్నారు. మానవుడి ప్రగతికి అడ్డంకిగా ఉన్న మూఢ నమ్మకాలను వదిలి సైన్స్ చూపిన దారిలో శాస్త్రీయ వైఖరిని ప్రతి విద్యార్థి అలవర్చుకోవాలి అన్నారు. తక్కువ సమయంలో సైన్స్ ఎగ్జిబిషన్ ఏర్పాటు చేసి బహుమతులు అందజేసిన సైన్స్ ఉపాధ్యాయులు రేపాక లింగయ్య ను ఉత్తమ ప్రతిభ కనపరిచిన విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులు మెరుగు రోచిష్ణుకుమార్, ఉప్పు కృష్ణయ్య,బైరు తిరుమలేష్, కొరివి మధు, అలీమోద్దీన్, తీపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, బుస్సా వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

మధుసూదన్ రెడ్డికి పరామర్శ

నవతెలంగాణ-నూతనకల్



ఇటీవల మండల పరిధిలోని వెంకపెల్లి గ్రామ సీపీఐ(ఎం) శాఖ కార్యదర్శి మాజీ సర్పంచ్ చూడి మధుసూదన్ రెడ్డి కి జరిగిన రోడ్డు ప్రమాదంలో కాలుకు తీవ్ర గాయాలయ్యాయి ఇట్టి విషయాన్ని తెలుసుకున్న తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మట్టి అంజిబాబు జిల్లా సహాయ కార్యదర్శి బత్తుల జనార్ధన్ గౌడ్ శుక్రవారం పరామర్శించి అతని ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు, ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు అంజయ్య వెంకన్న రవి ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎస్సారెస్పీ నీటిని విడుదల చేసి పంటపొలాలను కాపాడాలి

- సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కోట గోపి

నవతెలంగాణ-మద్దిరాల



ఎస్ఆర్ఎస్పీ నీటిని విడతలవారీగా కాకుండా రోజు విడుదల చేసి ఎండిపోతున్న రైతుల పంట పొలాలను కాపాడాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కోట గోపి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో సీపీఐ(ఎం) మండల కమిటీ సభ్యులు దీకొండ ఉపేందర్ అధ్యక్షతన జరిగిన మండల కమిటీ సమావేశానికి హాజరైన ఆయన మాట్లాడుతూ రైతాంగానికి చేతికందాల్సిన పంట పొలాలు నీళ్లు లేక ఎండిపోతుండడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. మండలంలో బోర్లు బావుల మీద ఆధారపడి వ్యవసాయం చేసిన రైతులకు భూగర్భ జలాలు అడుగంటి పోవడంతో నీళ్ల రాక పంట పొలాలను కాపాడుకునే పరిస్థితి లేక తీవ్ర ఆందోళనలో ఉన్నారని తెలిపారు. ఎస్సారెస్పీ కాలువల ద్వారా నీటిని విడుదల చేసి ఎండిపోతున్న పంట పొలాలను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వం పైన ఉందన్నారు. ఇప్పటికే రైతాంగం పండించిన పంటలకు సరైన మద్దతు ధర లభించక అప్పుల భారంతో ఇబ్బందులు పడుతుండడంతో మళ్లీ రబీ సీజన్లో నీటి కొరతతో పంటలు ఎండిపోవడం బాధాకరం అని అన్నారు. అన్నారు. రైతు సంక్షేమమే మా ధ్యేయమని చెబుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం రైతులు పడుతున్న ఇబ్బందులు పట్ల కనీసం స్పందించడం లేదని తెలిపారు. వెంటనే వ్యవసాయ అధికారులు గ్రామాల వారీగా పర్యటనలు జరిపి పంటలు ఎండిపోయిన రైతుల వివరాలు సేకరించి వారిని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి పోలోజు సైదులు, మండల కమిటీ సభ్యులు కల్లేపల్లి భాస్కర్, దీకొండ రంగయ్య,బద్దం మల్లారెడ్డి,శిధిరాల నారాయణ,గుడి కందుల బ్రహ్మం, పెరుమాళ్ళ మోష, ఉబ్బని వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమాన్ని విస్మరించిన ప్రజాపాలన

సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ములకలపల్లి రాములు

నవతెలంగాణ-కోదాడటౌన్



ప్రజాపాలన పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రజాసంక్షేమాన్ని విస్మరించటం సరైంది కాదని, కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలో ప్రకటించిన పథకాలను వెంటనే అమలు చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ములకలపల్లి రాములు డిమాండ్ చేశారు. శుక్రవారం అనంతగిరి మండల కేంద్రంలో సీపీఐ(ఎం) మండల కమిటీ సమావేశం జుట్టుకొండ వీరయ్య అధ్యక్షతన నిర్వహించగా.. సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ములకలపల్లి రాములు మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 13 మాసాలు పూర్తయినప్పటికీ ప్రభుత్వం ప్రకటించిన ఏ ఒక్క వాగ్దానం అమలు జరగలేదని వారు విమర్శించారు. ప్రజా పాలన పేరుతో ఇందిరమ్మ ఇల్లు, రైతు భరోసా, కూలీలకు ఆత్మీయ భరోసా ఇలాంటి పథకాలు ప్రకటించి నేటికీ అమలు జరగలేదని వారు ఆందోళన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పథకాలు ఊరుకొక కోడి ఇంటికొక ఈక లాగా ఉందని వారు ఎద్దేవా చేశారు. కూలీలకు ఉపాధి పథకం వెంటనే ప్రారంభించి వలసలు నివారించాలని డిమాండ్ చేశారు. ఈ యొక్క సమావేశంలో మండల కార్యదర్శి రాపోలు సూర్యనారాయణ మండల కమిటీ సభ్యులు సాదే కోటేశ్వరరావు, కొండమడుగుల వెంకటేశ్వర్లు, వెంపటి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

టెన్త్ విద్యార్థులపై ప్రభుత్వ టీచర్ల ప్రత్యేక శ్రద్ధ

- ప్రయివేటుకు దీటుగా విద్యాబోధన
- సాయంకాలం తరగతులు, ప్రతిరోజూ స్నాక్స్

నవతెలంగాణ-ఆత్మకూర్ ఎస్



ప్రయివేటు పాఠశాలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలను నడపాలని ప్రభుత్వ సంకల్పానికి మండలంలోని ప్రభుత్వ ఉపాధ్యాయులు ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తున్నారు . పదో తరగతిలో విద్యార్థుల ఉత్తమ ఫలితాల కోసం అంతర్గత పరీక్షలు నిర్వహిస్తున్నారు. తప్పిదాలను చెబుతూ రాబోయే పబ్లిక్ పరీక్షలు మళ్ళీ అలాంటి తప్పిదాలు చేయకుండా విద్యార్థులను సన్నద్ధం చేస్తున్నారు. చక్కటి హ్యాండ్ రైటింగ్ తో పాటు ఎలాంటి కొట్టివేతలు, అక్షర దోషం లేకుండా ఒక పేజీలో 15 నుంచి 16 వరుసలు వచ్చే విధంగా రాయాలని విద్యార్థులకు సూచిస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలలో 2024 విద్యా సంవత్సరంలో10 జీపీఏ గ్రేడ్ సాధించడానికి ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో పాటు సబ్జెక్టు టీచర్స్ విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నారు. ఉదయం, సాయంకాలం ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నారు. మధ్యాహ్నం ఒంటిగంటకు భోజనం తింటే ప్రత్యేక తరగతులు అయిపోయి ఇంటికి వెళ్లే వరకు కొన్ని గ్రామాల విద్యార్థులకు రాత్రి 7గంటలవుతుంది. అప్పటివరకు ఏమీ తినకపోవడంతో ఆకలితో ఇబ్బంది పడుతున్నారు. ఈసారి మార్చి 21 నుంచి 10వ తరగతి పరీక్షలు ప్రారంభమవుతున్నందున, విద్యార్థులకు ఫిబ్రవరి 1 నుంచే చాలా పాఠశాలలో ఉపాధ్యాయులు, దాతల సహాయంతో విద్యార్థులకు అల్పాహారం అందిస్తున్నారు. మండలంలో 12 జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు, కేజీబీవీ, ఆదర్శ పాఠశాల, గురుకుల పాఠశాలలు వున్నాయి. దాదాపు అన్ని పాఠశాలలో కూడా ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నారు. అన్ని పాఠశాలల్లోనూ కలిపి పదవ తరగతి విద్యార్థుల సంఖ్య 398గా ఉంది. వీరందరినీ మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించడమే కాకుండా, 10 జీపీఏ సాధించే విధంగా ఉపాధ్యాయులు కృషి చేస్తున్నారు.

నాణ్యమైన విద్యను అందిస్తున్నాం

బాసిత్ ,జెడ్పీహెచ్ఎస్ ప్రధాన ఉపాధ్యాయులు ఏపూర్

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంతోపాటు చదువు పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నాము. విద్యార్థులకు విద్యా సంవత్సరం నుండి ప్రత్యేక శ్రద్ధ పెట్టి డిసెంబర్ వరకు సిలబస్ పూర్తి చేశారు. రివిజన్ కూడా కావలసి ఉంది. ఇప్పటివరకు స్లిప్ టెస్టులు పాఠశాల అంతర్గత పరీక్షలు నిర్వహించాము. ప్రీ ఫైనల్ పరీక్షలు మార్చి 6 నుంచి 15 వరకు జరగనున్నాయి. ఈసారి మంచి ఫలితాలు వస్తాయని అనుకుంటున్నాము.

అర్థ మయ్యేలా బోధన చేస్తున్నారు

బానోత్ వంశి విద్యార్థి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఏపూర్

పాఠశాలలో సబ్జెక్టు టీచర్స్ అర్థమయ్యేలా డిసెంబర్ నెలలోపే సిలబస్ మొత్తం పూర్తి చేశారు. ప్రస్తుతం రివిజన్ నడుస్తుంది. ఉదయం సాయంకాలం తరగతులు నడుస్తున్నాయి. డౌట్స్ ను ఉపాధ్యాయులు నివృత్తి చేస్తున్నారు. తప్పకుండా 10 జీపీఏను సాధిస్తాను.

సైన్స్ జగతికి మూలం....

- కోదాడ మండల విద్యాధికారి ఎండి. సలీం షరీఫ్

నవతెలంగాణ-కోదాడటౌన్

సైన్స్ జగతికి మూలం సైన్సు లేకపోతే కాలం సాగదని కోదాడ మండల విద్యాధికారి ఎండి. సలీం షరీఫ్ అన్నారు. శుక్రవారం పీఎం శ్రీ బాయ్స్ హైస్కూల్ కోదాడలో జాతీయ విజ్ఞాన దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎండి. సలీం షరీఫ్ మాట్లాడుతూ.. వికసిత్ భారత్ కోసం ప్రపంచ స్థాయిలో భారతీయ యువత విద్యార్థి దశ నుండే విజ్ఞానాన్ని పెంపొందించుకొని సైన్సు అండ్ ఇన్నోవేషన్స్ లో నాయకత్వం వహించాలనీ కోరారు. రామన్ ఎఫెక్ట్‌ను కనుగొన్న సర్ సివి రామన్ ఫోటోకి పూల దండలు తో ఘనంగా నివాళులర్పించారు. అగస్త్య ఇంటర్నేషనల్ ఫౌండేషన్, సువెన్ ఫార్మా ఇనిస్ట్యూట్ సూర్యాపేట వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సంచార విజ్ఞాన శాస్త్ర ప్రయోగశాల వాహనం ద్వారా ఏర్పాటుచేసిన ప్రయోగదీపికలను, సైన్స్ ప్రదర్శనలను సందర్శించారు. ఈ. కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు డి. మార్కండేయ, సీనియర్ ఉపాధ్యాయురాలు వి.మీనాక్షి సైన్సు ఉపాధ్యాయులు ఈ శ్రీనివాసరెడ్డి, డి. లింగయ్య అశోక్ గౌడ్, హేమలత, కళ్యాణి, రాణి, మొబైల్ సైన్స్ ల్యాబ్ సిబ్బంది వీరేష్, వెంకటేశ్వర్లు, స్వరూప, గురవయ్య పాల్గొన్నారు.

ఘనంగా సేవాలాల్ జయంతి ఉత్సవం

నవతెలంగాణ-హుజూర్‌నగర్

రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్న సేవాలాల్ జయంతి ఉత్సవాలను గిరిజన సంఘాల ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమానికి బానోత్ తులసీ రామ్ నాయక్ సాంప్రదాయ గురువులు బోగు బండారు ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన భూక్య మంజు నాయక్ మాట్లాడుతూ సేవాలాల్ వారసత్వం గ్రహించి భావితరాల వారు ఆయన ఆదర్శంగా తీసుకోవాలన్నారు. అనంతరం ఇందిరా సెంటర్ నుండి పాత బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ భూక్య నాయక్, మాజీ జెడ్పీటీసీ మోతిలాల్ నాయక్, పార్వతి కొండా నాయక్, ధరావత్ నవీన్ నాయక్, లకావత్ సైదులు, బానోతు వీటి నాయక్, బాల నాయక్, శౌరి నాయక్, కాంగ్రెస్ పార్టీ పట్టణ కార్యదర్శి తన్నీరు మల్లికార్జున్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ సీపీఐ(ఎం) నాయకులు నాగవరపు పాండు, నాగేశ్వరరావు, శ్రీను నాయక్, ఆర్టీఓ వంగార శ్రీనివాస్, డీఎస్పీ శ్రీధర్ రెడ్డి, సీఐ చరమందరాజు, ఏడి సక్రు నాయక్, రవి నాయక్, కృష్టా నాయక్, పూజారులు ప్రేమ్ చందు పాల్గొన్నారు.

సైబర్ నేరాల పట్ల జాగ్రత్తగా ఉండాలి: ఏఎస్ఐ

నవతెలంగాణ-మునగాల

సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని ఏఎస్ఐ కల్లు శ్రీనివాసరెడ్డి సూచించారు. ఎస్పీ ఆదేశాల మేరకు శుక్రవారం మునగాల ఎస్ఐ బి.ప్రవీణ్ కుమార్ మోడల్ స్కూల్ కళాశాల విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గంజాయి, డ్రగ్స్ మత్తు మందులపై, పోలీసు కళా బృందాలు జిల్లాలోని విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని చెప్పారు. సైబర్ నేరాలపై, గంజాయి డ్రగ్స్ మత్తు మందులు, గుట్కాపై పటిష్టంగా పనిచేస్తున్నామని తెలిపారు. ప్రతి గ్రామంలో, స్కూల్లో కళాశాలలో చదువుకునే విద్యార్థులు, యువతి యువకులు ఇంటర్నెట్‌ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సైబర్ మోసాలపై 1930 టోల్‌ఫ్రీ నంబర్‌కు పిర్యాదు చేయాలన్నారు. ఇంకా వేధింపులపై 100కు సమాచారం ఇవ్వాలని తెలిపారు. గంజాయి మత్తుమందులకు సంబంధించిన సమాచారం ఎవరికైనా తెలిస్తే తప్పకుండా పోలీస్ సమాచారం ఇవ్వాలని తెలిపారు. అనంతరం పోలీసు కళాబృందంచే సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వ హించారు. ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ బూర సైద య్య గౌడ్, పోలీస్ సిబ్బంది కానిస్టేబుల్ శివ కోటేశ్వరరావు, మహిళా కానిస్టేబుల్ జ్యోతి, కళాబృందం ఇంచార్జ్ యల్లయ్య, క్రిష్ణ, చారి, నాగర్జున పాల్గొన్నారు.

అన్నదాన కార్యక్రమం

నవతెలంగాణ-హుజూర్‌నగర్

అమావాస్య సందర్భంగా పట్టణంలో జరిగిన అన్నదాన కార్యక్రమాన్ని మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కోతి సంపత్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని దానాల కంటే అన్నదానం చాలా గొప్పదని ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించడం వల్ల పేదలకు ఎంతగానో ఉపయోగపడతాయి అన్నారు. 400 మందికి అన్నదానం చేసినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో వాసవి వనిత క్లబ్ క్లబ్ ప్రెసిడెంట్ కరాలపాటి పాపారావు, సెక్రటరీ వీరవెల్లి కొండలు, వనితా క్లబ్ లెజెండ్ ప్రెసిడెంట్ పోలిశెట్టి ఝాన్సీ రాణి, సెక్రటరీ ప్రవల్లిక, పోలిశెట్టి వెంకటేశ్వర్లు, ఓరుగంటి నాగేశ్వరరావు, మురళి, వీడియో మహేష్, సతీషు, గోపి రామ్, నరేష్, వెంకటలక్ష్మి, నిత్యశ్రీ, ఈశ్వరమ్మ, పద్మ, వరలక్ష్మి, స్రవంతి, గీత, పావని, మణి పాల్గొన్నారు.

డ్రగ్స్, సైబర్ నేరాలపై అవగాహన

నవతెలంగాణ-మఠంపల్లి

మండల కేంద్రంలోని మోడల్ స్కూల్, కళాశాలలో శుక్రవారం డ్రగ్స్, సైబర్ నేరాలపై పోలీసు కళాబృందంతో అవగాహనా కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఎస్పి ఆదేశాల మేరకు ఎస్సై పి బాబు ఆధ్వర్యంలో ప్రతి గ్రామంలో విద్యార్థులకు, యువకులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. సైబర్ మోసాలపై 1930టోల్ ఫ్రీ నంబర్‌కు పిర్యాదు చేయాలని తెలిపారు. ట్రాఫిక్ రూల్స్ నుఅతిక్రమించొద్దన్నారు. ఈ కార్యక్రమంలో మోడల్ కళాశాల ప్రిన్సిపాల్ వీరబాబు, పోలీస్ కళా బృందం ఇన్చార్జి యల్లయ్య, గోపయ్య, గురులింగం, క్రిష్ణ, నాగార్జున, పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం

నవతెలంగాణ-కోదాడ టౌన్

సైన్స్ దినోత్సవం సందర్భంగా శ్రీ చైతన్య స్కూల్లో సైన్స్ ఎక్స్పో 2025 నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కోదాడ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ షేక్ జిలాని, ఏఈ జీవన్ ముఖ్య అతిథులుగా పాల్గొని వారు మాట్లాడుతూ జీవితంలో సైన్స్ యొక్క ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏజీఎం మురళికృష్ణ,ఆర్ఐ దండా వెంకటయ్య, ప్రిన్సిపల్స్ గోపాలస్వామి, వీరారెడ్డి,ప్రశాంతి, డీన్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మేర సంఘం ఆధ్వర్యంలో ఘనంగా టైలర్స్ డే



నవతెలంగాణ-తిరుమలగిరి

ప్రపంచ టైలర్స్ దినోత్స వాన్ని పురస్కరించుకొని తిరుమలగిరి మండల మేర సంఘం ఆధ్వర్యంలో మండల కేంద్రం చౌరస్తాలో విలియం హెూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మేర సంఘం తుంగతుర్తి నియోజకవర్గం, తిరుమలగిరి మండల అధ్యక్షులు రామగిరి సోమేశ్, గూడూరు వెంకన్నలు మాట్లాడుతూ టైలర్స్‌గా జీవనం సాగిస్తున్న తమకు ఉచిత కరెంటు, 50 ఏండ్లు నిండిన వారికి పెన్షన్, డబల్ బెడ్రూంలు ఇవ్వాలని సంఘం పక్షమున డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తుంగతుర్తి నియోజకవర్గం ఇన్చార్జి అధ్యక్షులు రామగిరి సోమేశ్, తిరుమలగిరి మండల అధ్యక్షుడు గూడూరు వెంకన్న, గౌరవాధ్యక్షులు రామగిరి ఉపేందర్, వాడపల్లి వెంకటేశ్వర్లు, కీర్తి సీతారాములు, కొండ సోమయ్య, గూడూరు కృష్ణ, మాడిశెట్టి అశోక్, సంఘ విజయ్, వెన్ను శ్రీనివాసులు, గూడూరు కార్తీక్, కొత్తకొండ సుమన్, గూడూరు వెంకటేష్, గూడూరు సోమన్న తదితరులు పాల్గొన్నారు.

కోదాడటౌన్: ఏండ్లుగా టైలరింగ్ వృత్తిని నమ్ముకుని జీవిస్తున్న టైలరింగ్ కార్మికులని ప్రభుత్వం ఆదుకోవాలి సీఐటీయూ జిల్లా కోశాధికారి కోటగిరి వెంకట్ నారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం కోదాడ పట్టణంలో ది కోదాడ మాస్టర్స్ అసోసియేషన్, టైలరింగ్ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ అనుబంధం) కలిసి టైలర్స్‌డేని ఘనంగా నిర్వహించి మాట్లాడారు. అమెరికాలో ఏలియాస్ హెూవే 150 సంవత్సరాల క్రితం కుట్టు మిషన్ కనుగొన్నాడని, నాటినుండి నేటి వరకు కుట్టు మిషన్ పై ఆధారపడ్డ లక్షలాదిమంది టైలరింగ్ కార్మికులు నేడు పనులు లేక పొట్టకూటి కోసం గ్రామాలు వదిలి పట్టణాలకు వలస వెళుతున్నారు. దేశంలో రెడీమేడ్ వ్యవస్థ వచ్చిన తర్వాత కార్మికులకు చేతినిండా పని లేక తింటానికి తిండి లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ఈ పరిస్థితులలో రాష్ట్ర ప్రభుత్వం టైలరింగ్ కార్మికులకు ఇళ్ల స్థలాలు డబల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలని కులవృత్తులను ప్రోత్సహించాలన్నారు. ఈ సమావేశంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ షేక్ బషీర్ సిఐటియు పట్టణ కార్యదర్శి ఎం ముత్యాలు మాజీ కౌన్సిలర్స్ షేక్ నయీమ్, డాక్టర్ బ్రహ్మం, ఓనర్స్ అసోసియేషన్ కార్యదర్శి నాగ చారి, షేక్ చాంద్ పాషా, సూర్య ప్రకాష్, యూనియన్ అధ్యక్షులు షేక్ జానీ షేక్ కాజా షేక్ పాషా సుందర్ బాబు మధు పాల్గొన్నారు.

సూర్యాపేట: టైలరింగ్ వృత్తిలో జీవిస్తున్న వారిని రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని పట్టణ క్లాత్ మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షులు, బీఆర్ఎస్ జిల్లా నాయకులు గండూరి కృపాకర్ అన్నారు. డాక్టర్ బాబు రాజేంద్రప్రసాద్ జయంతి, టైలర్స్ డే సందర్భంగా లేడీస్ టైలర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులు, వారి బంధువులకు అన్న ప్రసాద వితరణ చేశారు. ఈ సందర్భంగా కృపాకర్ మాట్లాడుతూ టైలర్స్‌కు, క్లాత్ మర్చంట్ వ్యాపారస్తులకు అవినాభవ సంబంధాలు ఉంటాయని తెలిపారు. వారికి ఏ ఆపద వచ్చినా క్లాత్ మర్చంట్ అసోసియేషన్ ఎల్లప్పుడు సహాయ సహకారాలు అందిస్తుందని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వృద్ధాప్యంలో ఉన్న టైలర్స్‌కు పెన్షన్‌తో పాటు, ఉచిత ఆరోగ్య బీమా సౌకర్యం కల్పించాలన్నారు. క్షవర వృత్తి వారికి ప్రభుత్వం ఉచితంగా విద్యుత్తు అందించినట్టుగానే టైలరింగ్ వృత్తిలో ఉన్న వారికి కూడా ఉచిత విద్యుత్



అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో లేడీస్ టైలర్స్ అసోసియేషన్ అధ్యక్షురాలు బోనగిరి చంద్రకళ, ప్రధాన కార్యదర్శి మొక్క రామాంజనేయులు గౌడ్, కోశాధికారి కోణం చంద్రశేఖర్, చనగాని అంజమ్మ,నాయకులు దూలం నగేష్, మేక సంపత్, వల్దాసు జగదీష్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

హుజూర్‌నగర్: కుట్టు మిషన్ కనిపెట్టి లక్షలాది మందికి జీవన ఉపాధి కల్పించిన విలియమ్స్ హెూవేని స్మరించుకుంటూ శుక్రవారం ప్రపంచవ్యాప్తంగా టైలర్స్‌డేను జరుపుకుంటున్నారు. అందులో భాగంగా పట్టణ టైలర్స్ యూనియన్ ఆధ్వర్యంలో టైలర్స్‌డేని నిర్వహించారు. ఈ సందర్భంగా జెండా ఆవిష్కరణ శ్రీనివాస్ చేశారు. టైలర్స్ జిల్లా నాయకులు బాజీవుల్ల మాట్లాడుతూ నిరుపేద టైలర్స్‌కి ఇళ్లస్థలాలు డబల్ బెడ్ రూమ్ రేషన్ కార్డులు ఇవ్వవలసిందిగా విజ్ఞప్తి చేసినారు. టైలర్స్ సంఘం కమిటీ సభ్యులు పర్వతం సతీష్ మాట్లాడుతూ ప్రభుత్వ పరంగా వచ్చే అన్ని సంక్షేమ కార్యక్రమాల్లో నిరుపేదలైన టైలర్స్ కు ప్రభుత్వం ప్రాధాన్యత కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో రామారావు, శ్రీరాములు, డేవిడ్, సత్యనారాయణ, పి వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, కాటయ్య, జానీ రామకృష్ణ, నర్సింహారావు, రాము, అంజి, సాగర కృష్ణ, సీతయ్య తదితరులు పాల్గొన్నారు.

3
నవతెలంగాణ
యాదాద్రి భువనగిరి
శనివారం | మార్చి 01, 2025 | www.navatelangana.com

'స్వర్ణకారుల సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలి'

నవతెలంగాణ-రామన్నపేట



స్వర్ణకారుల సంక్షేమం కోసం ప్రత్యేక సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని స్వర్ణకార సంఘం మండల అధ్యక్షులు కన్నెకంటి వెంకటేశ్వర చారి ప్రభుత్వాన్ని కోరారు. శుక్రవారం పట్టణంలోని మండల స్వర్ణకార సంఘ భవనములో మండల అధ్యక్షులు కన్నెకంటి వెంకటేశ్వరాచారి అధ్యక్షతన సంఘం సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వరచారి, మండల ఇన్‌చార్జ్ జిల్లా కోశాధికారి తంగళ్ళపల్లి గిరిధరాచారి మాట్లాడుతూ.. తమిళనాడు తరహాలో తెలంగాణలో కూడా సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలన్నారు. స్థానిక స్వర్ణకారుల వద్దనే పుస్తే, మెట్టెలు, వొంకు చేయించుకునే విధంగా అసెంబ్లీలో తీర్మాణం చేసి జువెలరీ షాపులలో అమ్మకుండా చట్టం చేయాలని వారు కోరారు. ఈ సమావేశంలో మండల ప్రధాన కార్యదర్శి కాన్జోజు శ్రీనివాసాచారి, శ్రీరామోజు నరసింహాచారి, కాన్జోజు పాండురంగా చారి, చోల్లేటి ప్రభాకరాచారి, ఆకవారపు ఉదయ్ కుమార్ చారి, ఉపేంద్రచారి, వెంకటాచారి, కాన్జోజు సైదుల్ చారి, కూరెళ్ళ రామకృష్ణ చారి, నాందేవ్ సంజయ్ పాల్గొన్నారు.

బర్త్‌డేలకు వృథా ఖర్చులు మానుకోవాలి

నవతెలంగాణ-రాజాపేట



పుట్టినరోజు వేడుకలకు వృథాఖర్చులు మానుకోవాలని సామాజిక ఉద్యమకారుడు బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జూకంటి ప్రవీణ్ కుమార్ అన్నారు. శుక్రవారం తన కూతురు ఉద్యమ అలియాస్ ఇవాన్షిక 3వ జన్మదినాన్ని పురస్కరించుకొని శుక్రవారం పారుపల్లి గ్రామ అంగన్వాడీ కేంద్రంలో పిల్లలకు పలకలు, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జూకంటి ప్రవీణ్ మాట్లాడుతూ ఆధునిక సమాజంలో పుట్టినరోజుల పేరిట విచ్చలవిడిగా వృథా ఖర్చు చేసే బదులు పేద వర్గాలకు ఉపయోగపడే సేవా కార్యక్రమాలు చేస్తే బాగుంటుందని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో యువజన సంఘం నేత కదారి శ్రీకాంత్ రెడ్డి, అంగన్వాడి టీచర్ ఆర్. నిర్మల, అంగన్వాడి ఆయా తదితరులు పాల్గొన్నారు.

రైతులకు రూ.25 వేల నష్టపరిహారం చెల్లించాలి

- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎండి.జహంగీర్

నవతెలంగాణ-వలిగొండ రూరల్



నీరులేక పంటలు ఎండిపోయిన రైతులందరికీ రూ.25 వేలు నష్టపరిహారం అందించాలని, స్థానిక ఎమ్మెల్యే గ్రామాల్లో పర్యటించి పంట నష్టపోయిన రైతుల వివరాలను అధికారులతో సర్వే నిర్వహించాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎండీ జహంగీర్ డిమాండ్ చేశారు. శుక్రవారం మండల పరిధిలోని టేకులసోమారం, పహిల్వాన్ పురం, పల్లెవంపు గ్రామాల్లో సీపీఐ(ఎం) వలిగొండ మండల కమిటీ ఆధ్వర్యంలో ఎండిపోయిన వరి పంటలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యాసంగి సీజన్‌లో ఆరుకాలం కష్టపడి రైతులు వరి ధాన్యాన్ని వేసుకోవడం జరిగింది. పంట చేతికి వచ్చే సమయానికి భూగర్భ జలాలు అందక బోరు మోటార్లు పనిచేయక సుమారు 600 ఎకరాలకు పైగా వరి పంట ఎండిపోవడం జరిగింది. అనేక మంది రైతులు వరి ధాన్యం చేతికి వస్తే అప్పులు తీర్చుకొని, కుటుంబ అవసరాలు కొద్దో గొప్పో తీరుతాయని ఆశపడి వరి ధాన్యం వేశారు. భూగర్భ జలాలు అందకపోవడంతో వేసినటువంటి వరి ధాన్యం ఎండిపోయి రైతుల ఆశలు ఆవిరి అయ్యే పరిస్థితి దాపురించిందని వారు అన్నారు. అనేక మంది రైతులు బోరు మోటార్ల మీద ఆధారపడి వరి ధాన్యాన్ని వేయడం జరిగింది ఇప్పుడు వేసిన వరి పంట ఎండిపోవడంతో రైతుల పరిస్థితి దయనీయంగా మారిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ అధికారులు కనీసం గ్రామాలలో పర్యటనలు చేయకుండా ఎండిపోయిన పంటలను అంచనా వేయకుండా మొద్దు నిద్రలో ఉన్నారని వారు అన్నారు. ఇది ఇలాగే కొనసాగితే మార్చి చివరి నెల వరకు జిల్లావ్యాప్తంగా పంటలు ఎండిపోయి రైతులు ఇబ్బంది పడే పరిస్థితి వస్తుందని వారు అన్నారు. ఎండిపోయిన పంటలకు రాష్ట్ర ప్రభుత్వం నివేదికలు జిల్లా కలెక్టర్లతో తెప్పించుకొని ఎకరాకు 25వేల రూపాయలు నష్టపరిహారం చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. స్థానిక ఎమ్మెల్యే గారు వెంటనే గ్రామాల్లో పర్యటించి రైతుల సమస్యలను అటు ప్రభుత్వం మరియు అధికారులకు మంత్రులు ముఖ్యమంత్రిపై ఒత్తిడి తేవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాటూరు బాలరాజు, మండల కార్యదర్శి సిర్పంగి స్వామి, జిల్లా కమిటీ సభ్యులు విప్లవం వెంకట్, మండల కమిటీ సభ్యులు చీర్క శ్రీశైలం రెడ్డి, నాయకులు చేగురి నగేష్, రేపాక ముత్యాలు, బంధారపు ధనంజయ, మల్లారెడ్డి, రామచంద్రారెడ్డి, దంతూరి నరసింహ, రామ హరి పాల్గొన్నారు.



ఇంటర్ పరీక్షలకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలి

- కలెక్టర్ హనుమంతరావు

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

మార్చి 5నుండి 25 వరకు నిర్వహించనున్న ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరముల పరీక్షలకు పకడ్బందీగా ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ హనుమంత రావు అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశం మందిరంలో ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణపై చీఫ్ సూపర్ డెంటెంట్, సిట్టింగ్ స్క్వాడ్, డిపార్ట్మెంటల్ అధికారులకు ట్రైనింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సరముల వార్షిక పరీక్షలు 2025 మార్చి 5వ తేదీ నుండి మార్చి25వ తేదీ వరకు జరుగుతాయని,జిల్లా లో 29 కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పరీక్షలు రాసేందుకు ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సర విద్యార్థులు 6208 మంది ద్వితీయ సంవత్సరం విద్యార్థులు 6350 మంది మొత్తంగా 12558 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నారు. చీఫ్ సూపర్ డెంటెంట్, సిట్టింగ్ స్క్వాడ్, డిపార్ట్మెంటల్ అధికారులు ఎలాంటి తప్పిదాలకు తావు లేకుండా చుడాలన్నారు. ఉదయం 9 గంటల నుండి 12 గంటల వరకు నిర్వహించే పరీక్షల నిర్వహణకు ఉదయం 8గంటల వరకే విద్యార్థులు పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని అన్నారు.సంబంధిత అధికారులు కేటాయించిన విధులను అత్యంత జాగ్రత్తతో అప్రమత్తంగా నిర్వహించాలన్నారు. విద్యార్థులు సమయానుకూలంగా పరీక్షా కేంద్రాలకు చేరే విధంగా ఆర్టీసీ బస్సులు నడపాలని, నిరంతరం పరీక్ష కేంద్రాలలో విద్యుత్తు సరఫరా ఉండేలా చర్యలు తీసుకో వాలని, మున్సిపాలిటీ, గ్రామపంచాయతీ పరిధిలో, ఎండలు ఎక్కువగా ఉన్నందున త్రాగునీరు ఏర్పాటు చేయాలన్నారు. పరీక్షా కేంద్రాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని, ప్రశ్నాపత్రాల కవరు శీలు తీయటం, జవాబు పత్రాలను కవరులో ఉంచి శీలు వేయడం సీసీ కెమెరాల పర్యవేక్షణలో జరుగుతుందన్నారు. ఫ్లయింగ్ స్క్వాడ్, సిట్టింగ్ స్క్వాడ్ పరీక్ష కేంద్రాలలో ఆకస్మికంగా సందర్శిస్తూ పరీక్షల నిర్వహణ సక్రమంగా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలన్నారు. పరీక్ష కేంద్రాల్లోకి సంబంధిత అధికారి చే జారీ చేయబడిన ఐడి కార్డులు ఉంటేనే తప్ప ఇతరులను ఎట్టి పరిస్థితుల్లో అనుమతించడం జరగదు అన్నారు. విద్యార్థులు హాల్ టికెట్లు డౌన్లోడ్ చేసుకోవాలని అన్నారు. టెలీ మానస్ ద్వారా విద్యార్థులు మానసిక ఒత్తిడి లకు లోను కాకుండా ఉండడానికి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గంగాధర్,జిల్లా ఇంటర్మీడియట్ అధికారి రోజా రమణి,జిల్లా ఎగ్జామ్స్ కమిటీ అధికారి మంజుల, ప్రభజస్టిస్ సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



విద్యార్థులకు బహుమతులు అందజేసిన కలెక్టర్

నవతెలంగాణ-ఆలేరుటౌన్

జనని స్వచ్ఛంద సేవ సంస్థ ఆధ్వర్యంలో ఇటీవల ఆలేరు పట్టణంలో పదవ తరగతి విద్యార్థులకు టాలెంట్ టెస్ట్ పరీక్షలు నిర్వహించగా, శుక్రవారం ఆలేరు మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు కలెక్టర్ హనుమంతరావు పరిశీలనకు రాగా, కలెక్టర్చే మండలంలోని వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులకు బహుమతులు పంపిణీ చేశారు. విద్యార్థిని విద్యార్థులలో తమ ప్రతిభను కనపర్చి ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు సాధించిన విద్యార్థులను అభినందించారు. ప్రథమ బహుమతి యేలుగల ఆర్యన్, ద్వితీయ బహుమతి పిన్నింటి రాంచరణ్ రెడ్డి, తృతీయ బహుమతి, చిట్టోజు సాయి ప్రసన్న బహుమతులు అందుకున్నారు. విద్యార్థుల మేధస్సు,ప్రతిభను వెలికితీసే ప్రయత్నంలో భాగంగా అహర్నిశలు ప్రయత్నం చేస్తున్న టాలెంట్ టెస్ట్ నిర్వాహక బృందాన్ని కలెక్టర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో కుతావాత్ కరుణాకర్, మైదం భాస్కర్, ఆలేటి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

ఆపదలో ఉన్న కార్యకర్తలకు అండగా ఉంటాం

గొంగిడి మహేందర్ రెడ్డి

నవతెలంగాణ-యాదగిరిగుట్ట



ఆపదలో ఉన్న పార్టీ కార్యకర్తలకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని డీసీసీబీ మాజీ చైర్మెన్ బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గొంగిడి మహేందర్ రెడ్డి తెలిపారు. శుక్ర వారం యాదగిరిగుట్ట మున్సిపల్ పరిధిలో మరణించిన బీఆర్ ఎస్ నాయకులు గౌటి సదానందం భార్య గౌటి లక్ష్మి మరణించడంతో ఆయన కుటుంబాన్ని పరామర్శించారు. ఆయనతో పాటు వారితోపాటు బీఆర్ఎస్ మండల అధ్యక్షులు కర్రే వెంకటయ్య, పట్టణ అధ్యక్షుడు పాపట్ల నరహరి, పార్టీ సీనియర్ నాయకులు పాండవుల భాస్కర్ ఉన్నారు.

మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనం అందించాలి

తహసీల్దార్ లాల్ బహదూర్

నవతెలంగాణ-రామన్నపేట



ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు మెనూ ప్రకారం మధ్యాహ్నం భోజనం అందించాలని తహసీల్దార్ లాల్ బహదూర్ సూచించారు. శుక్రవారం మండలంలోని ఇంద్రపాలనగరం ఎంపీపీఎస్ పాఠశాలను తహసిల్దార్ ఆకస్మికంగా సందర్శించి, మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వంటగది, స్టోర్ రూమ్ లను పరిశీలించారు. విద్యార్థులతో ముచ్చటించారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని ఈ సందర్భంగా తహసిల్దార్ సూచించారు.



విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

నవతెలంగాణ-వలిగొండరూరల్

విద్యార్థులకు శుభ్రతతో కూడిన నాణ్యమైన భోజనం అందించాలని జిల్లా విద్యాశాఖ అధికారి సత్యనారాయణ మధ్యాహ్న భోజన సిబ్బందికి సూచించారు. శుక్రవారం మండలంలోని సంగెంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలతోపాటు, ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజనాలను పరిశీలించి విద్యార్థులకు వడ్డించారు. ఈసందర్భంగా ఉపాధ్యాయులతో స్టాఫ్ మీటింగ్ నిర్వహించి విద్యార్థుల విద్యా ప్రమాణాలు పెంచే విధంగా ఉపాధ్యాయులు కృషిచేయాలన్నారు. అనంతరం విద్యార్థులచే నిర్వహించిన సైన్స్ ఫెస్టివల్‌ను ప్రారంభించి ప్రతిభ చూపిన విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్‌రెడ్డి, రేణుకాకుమారి, జనార్ధన్ రెడ్డి, స్వర్ణలత, వెంకట్ రెడ్డి, సతీష్ కుమార్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి సీపీఐ(ఎం) జిల్లా స్థాయి క్యాడర్ క్లాసులు



- సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ

నవతెలంగాణ-భూదాన్‌పోచంపల్లి

మార్చి1, 2 తేదీల్లో పిల్లాయిపల్లి గ్రామంలో నిర్వహిస్తున్న సీపీఐ(ఎం) జిల్లాస్థాయి క్యాడర్ క్లాసులను, 1న రాత్రి నిర్వహిస్తున్న బహిరంగ సభను జయప్రదం చేయాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ పిలుపునిచ్చినారు. శుక్రవారం కరపత్రాలు పంపిణీ చేస్తూ ప్రచారం నిర్వహించి మాట్లాడారు. గ్రామాలలో పేరుకపోయినా సమస్యలతో పాటు జిల్లా వ్యాప్తంగా ఉన్న సాగు, తాగునీరు, ప్రాజెక్టులు, కాలువలు, మూసీ జల కాలుష్యం, బీబీనగర్ లో ఉన్న ఎయిమ్స్ హాస్పిటల్ తో పాటు ఇతర ప్రభుత్వ హాస్పిటల్లో సౌకర్యాలు కల్పించాలని, భువనగిరి జిల్లా కేంద్రంలో డిగ్రీ, పిజీ, ఇంజనీరింగ్ కళాశాలలను ఏర్పాటు చేయాలని మార్చి నెల మొత్తం జిల్లా వ్యాప్తంగా పోరుబాట పేరుతో ఉద్యమాలు చేపట్టబోతున్నామని తెలియజేశారు. ఈ ఉద్యమాల గురించి పిల్లాయిపల్లిలో నిర్వహిస్తున్న రాజకీయ క్లాసులలో చర్చిస్తామని అన్నారు. ఈ క్లాసులను మార్చి 1న సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎస్. వీరయ్య, మార్చి 2న పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు బి.వెంకట్ బోధిస్తారని ఈ క్లాసుల సందర్భం పురస్కరించుకొని మార్చి 1న రాత్రి 7 పిల్లాయిపల్లి గ్రామపంచాయతీ వద్ద బహిరంగ సభ నిర్వహిస్తున్నామని ఈ బహిరంగ సభకు పార్టీ రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ, రాష్ట్ర కార్యదర్శి వర్గసభ్యులు జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్‌తో పాటు రాష్ట్ర, జిల్లా, మండల నాయకత్వం పాల్గొని ప్రసంగిస్తారన్నారు. ఈ బహిరంగ సభలో గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని నర్సింహ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) భువనగిరి డివిజన్ మాజీ కార్యదర్శి గూడూరు అంజిరెడ్డి, మండల కార్యదర్శివర్గ సభ్యులు గూడూరు బుచ్చిరెడ్డి, శాఖ కార్యదర్శి పత్తి బిక్షపతి, మండల కార్యదర్శివర్గ సభ్యురాలు అందెల జ్యోతి, గ్రామ సభ్యులు పగిళ్ల లావణ్య, పగిళ్ల గంగారెడ్డి, పగిళ్ల మల్లారెడ్డి, అశోక్, బాతుక బిక్షపతి, కాగు నర్సింహ, కంజర్ల అశోక్ గ్రామ ప్రజలు రంగయ్య, యాదయ్య, భూపాల్ రెడ్డి,బాబు, నర్సింహ, యాదయ్య, ఎల్లయ్య, సత్తయ్య , మల్లయ్య, కిష్టయ్య, నర్సమ్మ, బాలమ్మ, నాగమణి, మనోహర తదితరులు పాల్గొన్నారు.

ఖాళీ పోస్టులను భర్తీ చేయాలి

- సీఐటీయూ జిల్లా కోశాధికారి దోనూరు నర్సిరెడ్డి

నవతెలంగాణ-సంస్థాన్ నారాయణపురం



ఖాళీగా ఉన్న అంగన్వాడీ, ఆయా, టీచర్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని సీఐటీయూ యాదాద్రి భువనగిరి జిల్లా కోశాధికారి దోనూరు నర్సిరెడ్డి కోరారు. శుక్రవారం మండల కేంద్రంలో నిర్వహించిన పుట్టపాక సెక్టార్ సమావేశంలో ఆయన మాట్లాడారు. 60 ఏండ్ల వయసున్న ఆయాలను పని చేయలేరనే సాకుతో ఎనిమిది నెలల క్రితం ఇంటికి పంపించారన్నారు. వారి స్థానంలో కొత్తవారిని నియమించలేదన్నారు. మండలంలో 66 అంగన్వాడి కేంద్రాలు ఉండగా 33 కేంద్రాల్లో ఆయాలు లేరన్నారు. రెండు టీచర్ పోస్టులు ఖాళీ అయి రెండేళ్ల అవుతున్నా భర్తీ చేయలేదన్నారు. ఖాళీ పోస్టులను భర్తీ చేయాలని కోరుతూ ఫిబ్రవరి 5న స్థానిక తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేసామన్నారు. అయినా ప్రభుత్వము నుండి స్పందన లేదన్నారు. టీచర్ కు రూ.2లక్షలు,ఆయాకు 2లక్ష రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇస్తామని స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ప్రకటన చేసి సంవత్సరం గడుస్తున్నా ఇప్పటికీ ఏ ఉత్తర్వులు రాలేదన్నారు. గత 8సంవత్సరాల నుండి టీఏ,డీఏ బిల్లులు రాలేదన్నారు. గ్యాస్ బిల్లులు సక్రమంగా ఇవ్వడం లేదన్నారు.అంగన్వాడి సెంటర్లలో కరెంటు సరఫరా లేదన్నారు. ప్రభుత్వ పాఠశాల తో సమానంగా అంగన్వాడి కేంద్రాలకు వేసవి సెలవులు ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్స్ యూనియన్ మండలం కమిటీ ఉపాధ్యక్షులు ఎస్ విజయలక్ష్మి, ఏ.నిరూప, ఎస్.సుజాత, వై.అరుణ, డి.మంజుల, బి.వసంత, జ్యోతి, ఎం.శేషమ్మ, బి.అరుణ, కాలిక, ఎండి.జమృత, ఎస్.లలిత తదితరులు పాల్గొన్నారు.

జిల్లా స్థాయి రాజకీయ శిక్షణా తరగతులు

నవతెలంగాణ-భువనగిరి

సీపీఐ(ఎం) జిల్లా నాయకత్వ స్థాయి రాజకీయ శిక్షణా తరగతులు మార్చి1, 2న పోచంపల్లి మండలం పిల్లాయిపల్లి గ్రామంలో జరుగుచున్నవి. ప్రస్తుత రాజకీయ పరిణామాల్లో పార్టీ నిర్మాణం, పని విధానంలో దిద్దుబాటు కోసం నాయకత్వ స్థాయిలో శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నారు. ఈ తరగతులకు పార్టీ జిల్లా కమిటి సభ్యులు, మండలం, మున్సిపల్ కార్యదర్శులు, పూర్తి కాలం కార్యకర్తలు, ప్రజా సంఘాల జిల్లా కార్యదర్శులు హాజరుకానున్నారు. మొదటి రోజు పార్టీ నిర్మాణం-పని పద్ధతులు-ఎస్. వీరయ్య, రెండవ రోజు గతి తార్కిక భౌతిక వాదం పని పద్ధతులు- బి. వెంకట్ బోధన చేస్తారు.

విజయవంతం చేయాలి: సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్

మార్చ్ ఒకటో తేదీ 8 గంటలకు ప్రారంభమయ్యే శిక్షణా తరగతులకు పార్టీ ప్రజా సంఘాల జిల్లా కార్యదర్శులు హాజరు కావాలని కోరారు. 9 గంటలకు జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఉంటుందని తెలిపారు.

పాఠశాలలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

నవతెలంగాణ-ఆలేరుటౌన్



ఆలేరు మండల కేంద్రంలో శుక్రవారం జిల్లా ప్రజాపరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజన అమలుతీరును జిల్లా కలెక్టర్ హనుమంతరావు ఆకస్మికంగా తనిఖీ చేశారు. జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా విద్యార్థులు ఏర్పాటు చేసిన సైన్స్ ప్రాజెక్టులను పరిశీలించి విద్యార్థులతో మాట్లాడారు. అనంతరం విద్యార్థులతో కలిసి సహపక్తి భోజనం చేశారు. పాఠశాలలో ఏర్పాటు చేసిన కిచెన్ షెడ్ ను పరిశీలించారు. పాఠశాలలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో తహశీల్దారు అంజిరెడ్డి, ప్రధానోపాధ్యాయులు మంజుల పాల్గొన్నారు.

కరెంట్ సమస్యను పరిష్కరించాలి

నవతెలంగాణ-యాదగిరిగుట్ట



యాదగిరిగుట్ట మున్సిపల్ పరిధిలోని న్యూ గుండ్లపల్లి గ్రామంలో కరెంట్ సమస్యను పరిష్కరించాలని కోరుతూ ఏఈకి సీపీఐ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. గ్రామంలో ట్రాన్స్ ఫార్మర్‌లో ఓల్టేజి సమస్య వలన ప్రతి రోజు పలుమార్లు కరెంట్ పోవడం వలన విద్యార్థులు,ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నామన్నారు. వినతి పత్రం అందించిన వారిలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బండి జంగమ్మ,మండల కార్యదర్శి కల్లెపల్లి మహేందర్,సహాయ కార్యదర్శి పేరబొయిన మహేందర్,మండల కార్యవర్గ సభ్యులు పేరబొయిన బంగారు,గోరేటి రాములు,పబ్బాల స్వామి,భగత్ సింగ్ యూత్ అధ్యక్షులు రాజు పాల్గొన్నారు.



జిల్లాలో స్కూల్ హెల్త్ కార్యక్రమం


నవతెలంగాణ-భువనగిరి

జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డా.యం.మనోహర్ పర్యవేక్షణలో యాదాద్రి భువనగిరి జిల్లాకి సంబంధించిన అన్ని మండలాల్లోని ప్రభుత్వ హాస్టల్స్ ఐన బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, రెసిడెన్షియల్ స్కూల్స్, కాలేజీలు కలుపుకొని మొత్తం 89 హాస్టల్‌ల్లోని ప్రతి విద్యార్థిని, విద్యార్థులకు, స్కూల్ హెల్త్ కార్యక్రమంలో భాగంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు, సిబ్బంది అందరు ప్రభుత్వ హాస్టల్స్‌ని శుక్రవారం సాయంత్రం 4 గంటలకు సందర్శించి వైద్య పరీక్షలు నిర్వహించి వారికి తగిన సూచనలు ఇచ్చారు. వ్యక్తిగత పరిశుభ్రత గురించి, పరిసరాల పరిశుభ్రత గురించి, ప్రతి రోజు ఉదయం చేయు వ్యాయామాలు చేయడం గురించి ప్రతి రోజు తీసుకొనే పోషక ఆహారము గురించి విద్యార్థులకి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమము లో డిప్యూటీ డి.యం.యచ్.ఓ డా. యశోద, చౌటుప్పల్ ప్రో గ్రాం అధికార్లు, డా. కే. రామకృష్ణ , డా. సుమన్ కళ్యాణ్ పాల్గొన్నారు.

బీసీలకు 42శాతం రిజర్వేషన్లను స్వాగతిస్తున్నాం

- రజక వృత్తిదారుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వడ్డెబోయిన వెంకటేష్

నవతెలంగాణ-రామన్నపేట



స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వడాని, చట్టబద్ధత కల్పిస్తామని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించడాని రజక వృత్తిదారుల సంఘం స్వాగతిస్తున్నమని తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వడ్డెబోయిన వెంకటేష్ అన్నారు. శనివారం మండలంలోని ఎన్నారం, కక్కిరేణి, మునిపంపుల గ్రామాల్లో రజక సంఘం సభ్యత్వ కార్యక్రమం నిర్వహించి మాట్లాడారు. కక్కిరేణి గ్రామంలో ఉన్న సాకలి ఐలమ్మ విగ్రహానికి పూల పూలమాలలు వేసి నివాళులర్పించారు. జీవో నెంబర్ 2 ప్రకారం అమలవుతున్న ఉచిత విద్యుత్ పథకానికి సంబంధించినటువంటి విద్యుత్ బకాయిలను వెంటనే రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ సంస్థకు చెల్లించాలన్నారు. ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు అవనిగంటి స్వామి, జిల్లా కమిటీ సభ్యులు వడ్లకొండ రమేష్, పొన్న ఉప్పలయ్య, భువనగిరి శ్రీనివాస్, నాంపల్లి శ్రీనివాస్, మండల అధ్యక్షులు కొండూరు శంకరయ్య, చేతి వృత్తిదారుల సంఘం జిల్లా నాయకులు వేముల సైదులు, దయాకర్, వృత్తిదారులు అవనిగంటి రవి, రాములు, నడిగోటి పాండు, రమేష్ , స్వామి, గణేష్,నరేష్, సింగారం శ్రీనివాస్, నవీన్, బాసాని స్వామి పాల్గొన్నారు.

మల్లేష్ యాదవ్‌కి ఘన సన్మానం

నవతెలంగాణ-మోటకొండూరు



తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా నియమితులైన సిరబోయిన మల్లేష్ యాదవ్‌ని అనంతుల నవీన్ రెడ్డి ఆధ్వర్యంలో మండల కేంద్రములోని అంబేద్కర్ చౌరస్తా వద్ద ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ వంగపల్లి మహేందర్ మాజీ పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ వంగపల్లి శ్రీనివాస్, మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు రేగు చంద్రశేఖర్ సేవాదళ్ ఆలేరు నియోజకవర్గం ఇన్చార్జ్ భూమండ్ల బంగారి యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి రేగు రమేష్, మాజీ వార్డు నెంబర్ భూమండ్ల మల్లేష్, సీనియర్ నాయకులు బాల్ద వెంకటేష్, గాజుల వెంకటేష్, వడ్డే బోయిన పాండు, జంపాల నాగచందర్, భువనగిరి ఎల్లయ్య, సిరబోయిన వెంకటేష్ యాదవ్, సీస రాములు, గౌడ్ రేగు అశోక్, గడ్డం మహేష్ పాల్గొన్నారు.

ఇండో నేపాల్ క్రికెట్ ఛాంపియన్‌షిప్‌లో జేఎంజే విద్యార్థుల ప్రతిభ

నవతెలంగాణ-ఆలేరుటౌన్



ఇండో నేపాల్ టీ-10 క్రికెట్ ఛాంపియన్‌షిప్‌లో ఫిబ్రవరి 17, 18న జరిగిన టీ-10 క్రికెట్‌లో ఆలేరు పట్టణ కేంద్రంలోని జేఎంజే ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు పాల్గొని, ఇండియా తరుపున ఆడి ఇండో నేపాల్‌పై కప్ గోల్డ్ మెడల్ సాధించారు. ఇండియా తరుపున ఆడిన విద్యార్థులలో పి.చంద్ర తేజ్, వి.ప్రేమ్ తేజ్, ఎం.సంతోష్ లు ఉన్నారు. బాలికలు వికారాబాద్ లో జరిగిన రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలలో పాల్గొని విజయం సాధించారు.ఈ కబడ్డి పోటీలో పాల్గొన్న వారిలో ఏ.వేద సంహిత,తహసీన, కే.అనుష లు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆ యొక్క పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సిస్టర్.జయ భార్గవి వారికి అభినందనలు తెలియజేసి కప్,మెడల్స్ మరియు సర్టిఫికెట్ల ను ప్రధానం చేశారు. భవిష్యత్తులో మరెన్నో ఉన్నత శిఖరాలు ఎదగాలని,ఇలాంటి విజయాలు మరెన్నో సాధించాలని ఆకాంక్షించారు. ఉపాధ్యాయులు, మిత్రులు, బంధువులు క్రీడలలో గెలుపొందిన విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు.

కేసుల పరిష్కారానికి లోక్ అదాలతే మేలు



- న్యాయమూర్తులు ఎస్ ఉషశ్రీ, శిరీష

నవతెలంగాణ-రామన్నపేట

సమయం, డబ్బు వృథా కాకుండా ఉండడానికి, శాంతియుతంగా కేసుల పరిష్కారం చేసుకోవడానికి లోక్ అదాలతే మేలు అని సీనియర్ సివిల్ జడ్జి కం మండల్ లిగల్ సర్వీసెస్ కమిటీ చైర్మన్ ఎస్ ఉషశ్రీ, ప్రిన్సిపల్ సివిల్ జడ్జ్ శిరీష అన్నారు. శుక్రవారం స్థానిక కోర్టు ఆవరణలో క్రైమ్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సత్వర న్యాయం కోసం రాజీమార్గమే రాజమార్గం అనే పిలుపుతో నిర్వహించే లోకదాలత్‌ను, సద్వినియోగం చేసుకోవాలని వారు సూచించారు. నేరం చేసి సంవత్సరాల కొద్దీ కోర్టు ల చుట్టూ తిరగకుండా లోకాదాలతో సమస్యలను ఇరు పార్టీలు పరిష్కరించుకోవాలని వారు కోరారు. మార్చి 8 న నిర్వహించే మెగా లోక్ అదాలత్‌లో ఎక్కువ కేసులను పరిష్కారం చేసే దిశగా పోలీసులు, ప్యానల్ న్యాయవాదులు, లీగల్ ఎయిడ్ కౌన్సిల్స్, న్యాయవాదులు, స్వచ్ఛంద సంస్థలు కృషి చేయాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో వలిగొండ ఎస్ ఐ యుగంధర్, రామన్నపేట ఎస్ ఐ పి మల్లయ్య, మోత్కూర్ ఎస్ ఐ నాగరాజు, ప్యానల్ అడ్వకేట్ మామిడి వెంకట రెడ్డి, దంతూరి సత్తయ్య, లీగల్ ఎయిడ్ కౌన్సిల్ నోముల స్వామి పాల్గొన్నారు.

కరాటేతో ఆత్మస్థైర్యం

● ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి



నవతెలంగాణ-మిర్యాలగూడ

కరాటే నేర్చుకోవడం వల్ల విద్యార్థుల్లో ఆత్మస్థైర్యం పెరుగుతుందని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణంలోని రైస్‌మిల్ ఓనర్స్ అసోసియేషన్ కార్యాలయంలో సుమన్ షోటోఖాన్ కరాటే అకాడమి ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, సినీ హీరో సుమన్‌లు పాల్గొని విద్యార్థులకు కరాటే బెల్ట్స్, సర్టిఫికెట్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి మాట్లాతూ కరాటే నేర్చుకోవడం వల్ల ఆత్మస్థైర్యం పెరగడంతోపాటు శారీరక, మానసిక ఎదుగుదలకు దోహదపడుతుందన్నారు. ముఖ్యంగా ఆడపిల్లకు కరాటే శిక్షణ ఆత్మరక్షణకు ఉపయోగపడుతుందన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలి

నవతెలంగాణ-ఆత్మకూర్ ఎస్



సైబర్ నేరాలపై విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని హెడ్ కానిస్టేబుల్ గునుగుంట్ల గురిలింగం అన్నారు. శుక్రవారం మండల కేంద్రం లోని మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల బాలుర పాఠశాలలో సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆన్లైన్ యాప్‌లకు విద్యార్థులు దూరంగా ఉండాలని అన్నారు. ఫేస్బుక్ ట్విట్టర్ లాంటి ఆన్లైన్ వేదికలను దుర్వినియోగం చేస్తూ నేరాలకు పాల్పడే వారికి దూరంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, కానిస్టేబుల్ కీత నరేష్, మహేందర్ మధుసూదన్ రెడ్డి, విద్యార్థులు తదితరులు ఉన్నారు.

ప్రజా సమస్యలు తెలుసుకున్న కలెక్టర్

నవతెలంగాణ-చౌటుప్పల్



చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని 16, 20 వార్డుల్లో జిల్లా కలెక్టర్ హనుమంతరావు శుక్రవారం ఉదయం 5.30 గంటలకు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గంగాధర్‌తో కలిసి వార్డులను తనిఖీచేశారు. తనిఖీలో భాగంగా ఇంటింటికి తిరుగుతూ అమ్మా యాదాద్రి భువనగిరి కలెక్టర్‌ని అని ఆప్యాయంగా మాట్లాడారు. రోజూ సరిపడా నీళ్ల వస్తున్నాయా అని అడిగి తెలుసుకున్నారు. వాటర్‌మెన్ శంకర్‌ను పిలిచి రోజుకు ఇంటింటికి ఎన్ని నీళ్ల ఇస్తున్నారని, మిషన్ భగీరథ నీరు ఎంత సరఫరా చేస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. ప్రతిరోజూ ఇంట్లో మనిషికి 130 లీటర్ల చొప్పున నీళ్ల ఇవ్వాలని వాటర్‌మెన్‌ను ఆదేశించారు. ముద్దం కవిత ఇంటికి వెళ్లి నేను కలెక్టర్‌ను వచ్చాను అని చెప్పి ఏమి సమస్యలు ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఓపెన్ ప్లాట్లల్లో చెత్తాచెదారం వేసిన వారికి వెంటనే నోటీసు ఇచ్చి జరిమానా విధించాల్సిందిగా సానిటరీ ఇన్స్ పెక్టర్లను ఆదేశించారు. అదే విధంగా తీగల మణెమ్మ పింఛన్ రావడం లేదని కలెక్టర్‌కు తెలపగా వెంటనే కమిషనర్‌కు చెప్పి పింఛన్ వచ్చే విధంగా చూడాలని తెలిపారు. 16వ వార్డులో 10 ఇండ్లకు తాగునీరు రావడం లేదని ప్రజలు కలెక్టర్‌కు చెప్పగా వెంటనే కమిషనర్‌కు చెప్పి అక్కడికక్కడే వాటర్ ట్యాంకర్ తెప్పించి సమస్య పరిష్కారం చేసినందుకు స్థానిక ప్రజలు సంతోషం వ్యక్తంచేశారు. అనంతరం స్థానిక ప్రభుత్వాసుపత్రిని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీచేశారు. ప్రతి రోజూ హాస్పిటల్‌లో నార్మల్ డెలివరీలు చేయాలని, నెలకు కనీసం వంద డెలివరీలు చేయాలని కలెక్టర్ హాస్పిటల్ గైనకాలజిస్టుకు తెలిపారు. ఇప్పటి వరకు 20 డెలివరీలు చేశామని గైనకాలజిస్టు చెప్పడంతో కలెక్టర్ ఆగ్రహం వ్యక్తంచేశారు. ఆసుపత్రికి వచ్చిన వారి పట్ల దురుసుగా ప్రవర్తించినట్టయితే వారిపై తగిన చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు. హాస్పిటల్‌లో ఫిర్యాదుల బాక్స్ పెట్టాల్సిందిగా మున్సిపల్ కమిషనర్, తహశీల్దార్‌ను ఆదేశించారు. హాస్పిటల్‌లో అన్ని టెస్టులు చేయాలని, ఎట్టి పరిస్థితుల్లో ప్రయివేట్ ల్యాబ్‌లకు పంపితే అట్టి వారిపై చర్యలు తీసుకొని సస్పెండ్ చేస్తామని కలెక్టర్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ హరికృష్ణ, మున్సిపల్ కమిషనర్ కోమటిరెడ్డి నర్సింహారెడ్డి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసి ఆదుకోవాలి

● తెలంగాణ మజ్దూర్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి సుంకరి శ్రీనివాస్

● పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మెన్ పటేల్ రమేష్‌రెడ్డికి వినతిపత్రం అందజేత



నవతెలంగాణ-సూర్యాపేట

రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసి ఆర్టీసీ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని తెలంగాణ మజ్దూర్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి సుంకరి శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం స్థానిక తెలంగాణ పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మెన్ పటేల్ రమేష్‌రెడ్డి నివాసంలో ఆయనకు ఆర్టీసీ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ వినతి పత్రం అందజేసి మాట్లాడారు. గత ప్రభుత్వం ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేస్తానని ప్రకటన చేసిన నేటికీ అమలులోకి రాలేదన్నారు. ఆర్టీసీ యాజమాన్యం ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకుపోకుండా అడ్డుకుంటుందని తెలిపారు. ఆర్టీసీ కార్మికుల వేతన సవరణ బకాయిలు పెండింగ్లో ఉన్నాయని వాటిని వెంటనే విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు. గత 13 ఏళ్లుగా ఆర్టీసీలో ఉన్న ఖాళీలను భర్తీ చేయడం లేదని దీని మూలంగా ఉద్యోగులపై పనిభారం అధికంగా పడుతుందన్నారు. తక్కువ వేతనాలతో విధులు నిర్వహిస్తున్న ఆర్టీసీ ఉద్యోగులను ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మెన్ పటేల్ రమేష్‌రెడ్డి మాట్లాడుతూ ఆర్టీసీ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకు పోవడంలో తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మజ్దూర్ యూనియన్ సభ్యులు మాచర్ల భాస్కర్, ఏకాంబరం, నాయనీ విద్యాసాగర్ పాల్గొన్నారు.

జర్నలిస్టుల హక్కుల సాధన కోసం ఉద్యమానికి సిద్ధం కావాలి

● టీయూడబ్ల్యూజే హెచ్ -143 గుండగోని జయశంకర్ గౌడ్ జిల్లా అధ్యక్షులు

నవతెలంగాణ -చండూరు



జర్నలిస్టులకు ప్రయోజనం చేకూర్చే అక్రిడేషన్ కార్డుల జారీలో కోతలు విధించడానికి ప్రయత్నాలు జరుగు తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని, అవసరమైతే రోడ్డు ఎక్కి అయినా జర్నలిస్టుల హక్కులకు భంగం కలగకుండా ప్రత్యక్ష పోరాటాలకు టీయూడబ్ల్యూ జే హెచ్-143 యూనియన్ ప్రత్యక్ష పోరాటాలకు సిద్ధంగా ఉంటుందని సంఘం జిల్లా అధ్యక్షులు గుండగోని శంకర్ గౌడ్ అన్నారు. ఆ యూనియన్ మునుగోడు నియోజకవర్గం జర్నలిస్టుల విస్తృతస్థాయి సమావేశం శుక్రవారం గట్టుప్పల్ లోని రైతు వేదికలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీయూడబ్ల్యూజే ట్రేడ్ యూనియన్ కార్మిక సంఘం ఏ ఒక్క పార్టీకి వ్యతిరేకం, అనుకూలం కాదని, ఏ ప్రభుత్వం ఉన్నా జర్నలిస్టుల హక్కులకుభంగం కలగకుండా, వారి సంక్షేమం కోసం మాత్రమే పనిచేస్తుందని వెల్లడించారు. జర్నలిస్టుల యూనియన్ ను పటిష్టవంతం చేయడానికి మండల స్థాయి నుండి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ముమ్మరం చేస్తే వారం రోజుల్లోగా సభ్యత్వం తీసుకున్న ప్రతి ఒక్కరికి యూనియన్ గుర్తింపు కార్డులు జారీ చేస్తామని తెలిపారు. మునుగోడు నియోజకవర్గంలోని చండూరు, నాంపల్లి, మరిగూడెం, గట్టుప్పల్, మునుగోడు, మండల కమిటీలను నూతన కమిటీలను వెంటనే ఏర్పాటు చేయాలని ఆదేశించారు. సభ్యత్వం ఉన్నవారికి మాత్రమే కమిటీలలో చోటు కల్పించాలని అన్నారు. అనంతరం వారికి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ గాలెంక గురుపాదం, జిల్లా ఉపాధ్యక్షులు పోలగోని లక్ష్మీకాంత్ గౌడ్, సీనియర్ జర్నలిస్ట్ ఎం గాలయ్య, శ్రీశైలం, రామస్వామి, జి వినోద్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

నియోజకవర్గ అధ్యక్షులుగా...

మునుగోడు నియోజకవర్గ టీయూడబ్ల్యూజే -143 నూతన కమిటీకి అధ్యక్షులుగా బొడ్డు సతీష్ గౌడ్, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శిగా కోడి రాములు ను ఏకగ్రీవంగా ఎన్నుఉన్నారు. చేశారు. నియోజకవర్గ ఉపా ధ్యక్షులుగా కామిశెట్టి యాదయ్యను ఎన్నుకున్నారు. త్వరలో పూర్తిస్థాయి కమిటీని ప్రకటిస్తామని నూతన అధ్యక్ష కార్యదర్శులు బొడ్డు సతీష్ గౌడ్, కోడి రాములు తెలిపారు.

హామీల అమలులో ప్రభుత్వం విఫలం

నవతెలంగాణ-మిర్యాలగూడ



గత ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని ఎంసీపీఐయూ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వస్కుల మట్టయ్య అన్నారు. శుక్రవారం మిర్యాలగూడ తహసీల్దార్ కార్యాలయం ముందు ఆ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. అనంతరం కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలుకు బడ్జెట్‌లో నిధులు కేటాయించాలని అన్నారు. బడ్జెట్‌లో విద్యా, వైద్యం, మహిళ, యువజన, సంక్షేమ రంగాలకు 40శాతం నిధులు కేటాయించాలని అన్నారు. పేద ప్రజలకు ఇందిరమ్మ ఇండ్లు కేటాయించాలని, నిరుద్యోగులకు జాబ్ క్యాలెండర్‌ను ప్రకటించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వస్కుల సైదమ్మ, జిల్లా సహాయ కార్యదర్శి పోతుగంటి కాశీ, జిల్లా నాయకులు భరత్, మోహన్‌నాయక్, మారయ్య, మల్లేష్, లాలునాయక్, ఇమ్మానియేల్, మౌనిక, కిరణ్, రవి, ఆశీర్వాదం, వీరన్న, ప్రశాంత్, స్వర్ణమ్మ తదితరులు పాల్గొన్నారు.

వాసవి కపుల్స్ ఆధ్వర్యంలో టైలర్స్‌కు సన్మానం

నవతెలంగాణ-నకిరేకల్

నకిరేకల్ వాసవి కపుల్స్ క్లబ్ అధ్యక్షుడు తేలుకుంట్ల రాజు ఆధ్వర్యంలో టైలర్స్ డే పురస్కరించుకుని టైలర్ల సేవలను గుర్తించి వారిని శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో క్లబ్ ప్రధాన కార్యదర్శి శ్రీకాకోళ్ల వెంకన్న, కోశాధికారి బ్రహ్మదేవర వేణు ,ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్లు ఉప్పల వెంకటరమణ, దేవరశెట్టి సత్యనారాయణ, జోన్ చైర్మన్ గుండా నరేందర్, చార్టెడ్ అధ్యక్షులు గుండా గోపి, పూర్వ అధ్యక్షులు ఉప్పల సంతోష్ కుమార్, వీరవెల్లి రఘునాథ్ పాల్గొన్నారు.

రైతు వ్యతిరేక నల్ల చట్టాలను రద్దు చేయాలి

నవతెలంగాణ-యాదగిరిగుట్ట



కేంద్ర ప్రభుత్వం చేసిన రైతు వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు డిమాండ్ చేశారు. అఖిల భారత తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా మూడవ మహాసభల కరపత్రం ను శుక్రవారం మండల కేంద్రంలోని ఆ పార్టీ కార్యాలయంలో ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యాదాద్రి భువనగిరి జిల్లాలోని మూసీ పరిరక్షణ చేయాలన్నారు. రైతు సంఘం నాయకులను మార్కెట్ కమిటీలలో నామినేట్ చేయాలని కోరారు. రాష్ట్ర వ్యాప్తంగా రైతుల ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం యాదగిరిగుట్ట మండలం ధర్మారెడ్డి గూడెం స్టేజి వద్ద జరిగే ఏఐకేఎస్ జిల్లా మహాసభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యురాలు బండి జంగమ్మ, మండల కార్యదర్శి కల్లేపల్లి మహేందర్, సహాయ కార్యదర్శి పేరబోయిన మహేందర్, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు గోరేటి రాములు, మండల కార్యవర్గ సభ్యులు పేరబోయిన బంగారు, గోపగాని రాజు, మాటూరు మల్లయ్యపాకలపాటి రాజు తదితరులు పాల్గొన్నారు.

పంటపొలాలకు నష్టపరిహారమివ్వాలి

నవతెలంగాణ-మోత్కూర్



ఎండిపోయిన పంట పొలాలకు ప్రభుత్వం ఎక రానికి రూ.25 వేల చొప్పున నష్ట పరిహారం ఇచ్చి రైతులను ఆదుకోవాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మోత్కూర్ మండలం పాలడుగు గ్రామంలో బావిలో నీరు అడిగంటి ఎండిపోయిన దడిపల్లి సైదులు వరిపొలాన్ని సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో పరిశీలించి మాట్లాడారు. నిండు పొట్ట దశలో నీళ్ళులేక నిలువునా ఎండిపోయిందని, రైతులు దిక్కు తోచని పరిస్థితిలో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కమిటీ సభ్యులు దడిపల్లి ప్రభాకర్, శాఖ కార్యదర్శి పిట్టల చంద్రయ్య, సహాయ కార్యదర్శి కొంపల్లి గంగయ్య, వెండి యాదగిరి, చింతకింది సోమరాజు, వడ్డేపల్లి లక్ష్మణ్, రాజమల్లు పాల్గొన్నారు.

రైతుల సమస్యలను పరిష్కరించాలి

నవతెలంగాణ-మోటకొండూరు

మండల కేంద్రంలో సీపీఐ ఆఫీస్ ఆవరణలో తెలంగాణ రైతు సంఘం మండల 3 వమహాసభ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ మహాసభకు ముఖ్యఅతిథిగా రైతు సంఘం జిల్లా కార్యదర్శి జక్క దయాకర్ రెడ్డి సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి బొలగాని సత్యనారాయణ హాజరై సంయుక్తంగా మాట్లాడుతూ దేశవ్యాప్తంగా డాక్టర్ స్వామి నాథన్ కమిటీ సూచనల మేరకు అన్ని రకాల పంటలకు అయ్యే ఖర్చుకు అదనంగా మరో 50శాతం కలిపి మద్దతు ధరను నిర్ణయించాలని కేంద్ర ప్రభుత్వ వ్యతిరేక నల్లచట్టాలను రద్దు పరచాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి గాదేగాని మాణిక్యం ఆలేటి బాలరాజు రైతు సంఘంజిల్లా నాయకులు ఉప్పల కొమురయ్య నల్ల యాదవ రెడ్డి రేగుయాదయ్య పైల రామ్ రెడ్డి గంగాధర్, రాజయ్య, బీరకాయల మల్లేష్ ఆడెపు నర్సింహులు పుల్లె కొమురయ్య మార బోయిన దేవరాజు, నల్ల రాములు, సొప్పరి సోములు ,బీరకాయల పోశయ్య తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు శాస్త్రీయదృక్పథాన్ని పెంపొందించుకోవాలి



బి. డాక్టర్ రాజు

నవతెలంగాణ-మిర్యాలగూడ

విద్యార్థుల్లో సరైన మౌలిక వస్తు లేక రానురాను శాస్త్ర దృక్పథం లోపిస్తుందని సరైన శాస్త్రీయత అలవర్చుకొని భవిష్యత్తులో శాస్త్రవేత్తలుగా ఎదిగినప్పుడే భారతదేశం మరింత అభివృద్ధి చెందగలదని సామాజికవేత్త డాక్టర్ రాజు అన్నారు. ఫిబ్రవరి 28 జాతీయ సైన్సు దినోత్సవంపురస్కరించుకొని జన విజ్ఞాన వేదిక స్థానిక మిర్యాలగూడలోని బాలికల ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు విజయ కుమారి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సైన్స్ డే ఉత్సవాలలో ఆయన మాట్లాడారు. తెలంగాణ విద్యావంతుల వేదిక రాష్ట్ర అధ్యక్షులు అంబటి నాగయ్య మాట్లాడుతూ ప్రపంచ దేశాల్లో విద్యపై ఎక్కువగా ఖర్చు పెడుతూ శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొం దించుకుంటుంటే సాంప్రదాయాల పేరుతో నానాటికీ మూఢ విశ్వాసాలు పెరుగుతున్నాయని మూఢ విశ్వాసాలు నిర్మూలించవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు. సమూహ రిటర్న్ ఫోరం ఉమ్మడి జిల్లా కన్వీనర్ కస్తూరి ప్రభాకర్ మాట్లాడుతూ పాఠశాలలో పరిశోధన శాల లను నిర్మించి, ప్రభుత్వ విద్యను బలోపేతం చేసినప్పుడే పేద విద్యార్థులకు న్యాయం జరుగుతుందని అన్నారు. తదనంతరం జన విజ్ఞాన వేదిక నిర్వహించిన జీవ పరిణామం మనిషి పుట్టుక అనే వ్యాసరచనలో పాల్గొని గెలుపొందిన విద్యార్థులకు మెమెంటో ప్రశంస పత్రాలు అందజేశారు. బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థులు సైన్స్ ఎగ్జిబిట్స్ తయారు చేసి ప్రదర్శించారు. కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక నాయకులు జె కొండల్ రెడ్డి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కందుకూరి సుదర్శన్, చీదెళ్ల యాదయ్య, సాంస్కృతిక సారధి కళాకారులు ఆర్ వి ప్రతాప్, సలాకర్, పాఠశాల టీచర్స్ తదితరులు పాల్గొన్నారు.

ఎండిపోయిన పొలాల రైతులను ఆదుకోవాలి

● రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దండా వెంకటరెడ్డి



నవతెలంగాణ-ఆత్మకూరు ఎస్

మండలంలో ఎస్సారెస్పీ నీళ్ల రాక ఎండిపోయిన పంట పొలాల రైతులను ఆదుకోవాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దండా వెంకటరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం ఆత్మకూరు మండలంలోని నశింపేట గ్రామంలో ఎండిపోయిన పంట పొలాలను తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూగర్భ జలాలు అడుగంటిపోయి ఎస్సారెస్పీ నీళ్ల రాకపోవడంతో రైతుల పంట పొలాలు ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్సారెస్పీ నీళ్ల ద్వారా చెరువులు కుంటలు నింపి భూగర్భ జలాలు ఉబికి వచ్చేలా చేయాల్సిన విదంగా అధికారులు చేయడం లేదని అన్నారు. పంటపొలాలు ఎండిపోవడంతో రైతులు అప్పుల పాలై తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నష్టపోయిన పంట పొలాలకు ఎకరానికి 25 వేల రూపాయల చొప్పున పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు అవిరె అప్పయ్య రైతు సంఘం మండల కార్యదర్శి సోమిరెడ్డి దామోదర్ రెడ్డి ప్రజా సంఘాల నాయకులు సానబోయిన ఉపేందర్,ఎరుకల నాగరాజు, మూల విజయ్ రెడ్డి ,రైతులు ములకలపల్లి బుచ్చయ్య, గుండాల లింగయ్య, సురేష్, గంధం నరసయ్య, గుండాల హనుమంతు, వీరబోయిన రాములు పాల్గొన్నారు.

మారణకాండను నిలిపివేయాలి

నవతెలంగాణ-భువనగిరి

దండకారణ్యంలో ఆదివాసి ప్రజలపై పారా మిలటరీ దళాలతో జరుగుతున్న మారణకాండను ఆపాలని ఉమ్మడి నల్లగొండ జిల్లా ఆదివాసి హక్కుల పోరాట సంఘీబావ వేదిక కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్. శుక్రవారం స్థానిక ఎస్‌వి హోటల్‌లో బట్టు రాంచంద్రయ్య సీనియర్ నాయకుల అధ్యక్షతన సంఘీబావ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ దండకారణ్యంలో ఆదివాసి ప్రజలపై పారా మిలటరీ దళాలతో జరుగుతున్న మారణకాండను వెంటనే నిలిపివేయాలన్నారు. అనంతరం ఆదివాసి హక్కుల పోరాట సంఘీబావ వేదిక, ఉమ్మడి నల్లగొండ జిల్లా కమిటి ఎన్నుకున్నారు. కమిటీ కన్వీనర్లుగా బట్టు రాంచంద్రయ్య, సామ మల్లారెడ్డి, కొండమడుగు నర్సింహ్మ, ఏశాల అశోక్, దాసరి లక్ష్మయ్య, పంగ రవి, రామయ్య, రుద్రాక్షి దుర్గయ్య, గురువయ్య, ఈశం యాదగిరి, సి.హెచ్. సుధాకర్, భద్రయ్య తలమళ్ళ హుస్సేన్, వెంకట్ యాదవ్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కమిటి పోరాటాలకు ఎల్లవేళలా మా పార్టీ ప్రజా సంఘాల తోయుక్తముగా పాల్గొంటామన్నారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర కమిటి తరపున లక్ష్మణ్ గడ్డం రాష్ట్ర కన్వీనర్, జక్కుల వెంకటయ్య, జక్కుల బాలయ్య, అబ్బన్న, రఘు, బయ్యన్న మొదలగు రాష్ట్ర నాయకులతో పాటు ఉమ్మడి నల్లగొండ జిల్లా ప్రజాసంఘాలు, వామపక్ష పార్టీల ప్రతినిధులు సుమారు 100 మందితో భువనగిరిలో సంఘీబావ సదస్సు జరిగింది.

'ఉద్యోగ విరమణ సహజం '

నవతెలంగాణ-చిలుకూరు

ప్రతి ఉద్యోగి ఉద్యోగం పొందే రోజే రిటైర్మెంట్ తేదీ ఖరారు చేస్తారని ఎంఈఓ గురవయ్య అన్నారు. శుక్రవారం మండలంలోని ఆచార్యుల గూడెం గ్రామంలో జెడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.రామిరెడ్డి రిటైర్మెంట్ సన్మాన సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఉద్యోగరీత్యా రామ్ రెడ్డి పలు ఉన్నత పాఠశాలలో పనిచేసే విద్యార్థుల మన్ననలను పొందారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బజ్జూరి వెంకటరెడ్డి, మాజీ సర్పంచులు మాజీ రిటైర్మెంట్ హెడ్మాస్టర్లు ఉపాధ్యాయులు, ఎంపీటీసీలు ఘన సన్మానం చేసి వీడ్కోలు పలికారు.

విద్యార్థులు సమాజానికి దిక్సూచిలా ఎదగాలి

● మండల విద్యాశాఖ అధికారి బోయిని లింగయ్య

నవతెలంగాణ-తుంగతుర్తి



శాస్త్ర,సాంకేతికతతో దేశ ఔన్నత్యాన్ని చాటి చెప్పిన సి.వి. రామన్ స్ఫూర్తితో విద్యార్థులు పరిశోధనల్లో రాణించి,సమాజానికి దిక్సూచిలా ఎదగాలని మండల విద్యాశాఖ అధికారి బోయిని లింగయ్య అన్నారు.శుక్రవారం జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంలోని శ్రీ విద్యాభారతి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో సివి రామన్ చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పించి మాట్లాడారు. ఈ మేరకు విద్యార్థుల్లో సైన్స్ పట్ల ఆసక్తి పెంచేలా ప్రయోగాలతో విద్యా బోధన జరగాలన్నారు.అనంతరం విద్యార్థులు తయారుచేసిన సైన్స్ ప్రదర్శనలను తిలకించి అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ మల్లయ్య డైరెక్టర్లు వెంకటగోపాల్, నజీరుద్దీన్ సైన్స్ ఉపాధ్యాయురాలు ఉమ పాఠశాల ఉపాధ్యాయ బృందం రమేష్, లింగమూర్తి, సురేష్,రిత, స్వప్న, అనిత, రాధ,మున్ని, ఉమ తదితరులు పాల్గొన్నారు.

రఘు కుటుంబానికి అండగా ఉంటాం

● ఎంజేఎఫ్ జాతీయ అధ్యక్షులు మాతంగి దాసు

నవతెలంగాణ-కోదాడ టౌన్



కోదాడ పట్టణానికి చెందిన సీనియర్ జర్నలిస్టు పడిశాల రఘు కుటుంబానికి అండగా ఉంటామని ఎంజేఎఫ్ జాతీయ అధ్యక్షులు మాతంగి దాసు అన్నారు. రఘు ఇటీవల మృతి చెందగా శుక్రవారం అతని కుటుంబాన్ని పరామర్శించి మాట్లాడారు. కోదాడ నియోజకవర్గ వ్యాప్తంగా జర్నలిస్టుల తరపున ముందుండి ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టాడని అలాగే మాదిగ జర్నలిస్టులకు రాష్ట్ర నాయకుడిగా ఎన్నో సేవలందించారంటూ ఈ సందర్భంగా గుర్తు చేశారు. రఘు కుటుంబానికి అండగా ఉంటామని అన్నారు. పడిశాల రఘు మృతి పట్ల ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ కూడా తీవ్ర విచారం వ్యక్తం చేశారని తెలిపారు. రఘు కుటుంబాన్ని పరామర్శించేందుకు మంద క్రిష్ణ మాదిగ కూడా సిద్ధంగా ఉన్నారని త్వరలోనే రఘు కుటుంబాన్ని పరామర్శిస్తారని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంజెఎఫ్ రాష్ట్ర నాయకులు కోట రాంబాబు, బంక వెంకట్ రత్నం, పిడమర్తి గాంధీ, జిల్లా నాయకులు బొంగారాల మట్టయ్య, తోటపల్లి నాగరాజు, రవీందర్, నియోజకవర్గ నాయకులు చెరుకుపల్లి శ్రీకాంత్,సత్యరాజ్, తదితరులు పాల్గొన్నారు.

రైతులకు అందుబాటులో యూరియా



నవతెలంగాణ-ఆత్మకూరు ఎస్

వేసవి సాగుకు రైతులకు సరిపడా యూరియా అందుబాటులో ఉన్నదని రైతులు ఆందోళన చెందవలసిన అవసరం లేదని మండల వ్యవసాయ అధికారిని దంతాల దివ్య అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని ఏపూరు, నెమ్మికల్ గ్రామాలలోని పిఎసిఎస్ కేంద్రాలలో యూరియా పంపిణీ పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఏపూరు పిఎసిఎస్ కేంద్రానికి 1213 బస్తాలు, నెమ్మికల్ కేంద్రానికి 560 బస్తాలు వచ్చాయని రైతుల అవసరాన్ని దృష్టిలో ఉంచుకొని మరిన్ని యూరియా బస్తాలు తెప్పిస్తామని అన్నారు.

శివాలయంలో మార్కెట్ కమిటీ చైర్మెన్ పూజలు

నవతెలంగాణ-ఆలేరుటౌను

ఆలేరు మండలం తూర్పుగూడెం గ్రామంలో శుక్రవారం రాజరాజేశ్వరి ఆలయం మహాశివరాత్రి ఉత్సవ కార్యక్రమాలలో చివరి రోజు ముగింపు సందర్భం పురస్కరించుకొని, ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్, అయినాల చైతన్య మహేందర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చాడ కరుణాకర్ రెడ్డి, బోయిని కొండల్, బీజ్యల నాగరాజు, దూడల శ్రీధర్‌గౌడ్, గాజరాజుల బుచ్చి రాములు ,ఆధ్యాత్మిక వేత్త డాక్టర్ అంజయ్య స్వామి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలి

నవతెలంగాణ-మిర్యాలగూడ




విద్యార్థులు చిన్ననాటి నుండి శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానమును పెంపొందిం చుకోవాలని రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత కుర్ర కృష్ణ కాంత్ నాయక్ కోరారు. శుక్రవారం స్థానిక ప్రభుత్వ పాఠశాలల్లో జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా సివి రామన్ చిత్రపటానికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన,క్విజ్, చిత్ర లేఖనం నిర్వహించి పాఠశాలలోని విద్యార్థులు స్వయంగా తయారు చేసుకుని వచ్చిన వివిధ రకాల ఎగ్జిబిట్లను ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల దైనందిన జీవితంలో ఉపయోగించే సైన్స్ ప్రాముఖ్యత గురించి సందేశాన్ని వ్యాప్తి చేయడానికి జాతీయ సైన్స్ దినోత్సవాన్ని జరుపుకుంటారన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ముంతాజ్, సంతోష్, అనిత జ్యోతి,ధనలక్ష్మి, అశ్విని, ,బెబిరాణి, కాంతయ్య, పద్మావతి, కరుణాకర్, జానయ్య, లక్ష్మయ్య, స్వామి, మీనా, భవాని, సీమా, నస్రీన్, దనమ్మ, రేణుక, పేరయ్య తదితరులు పాల్గొన్నారు.

పౌర హక్కుల దినోత్సవం

నార్కట్‌పల్లి: మండలంలోని అమ్మనబోలు గ్రామంలోని ఎస్సీ కాలనీలో పౌర హక్కుల దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దళితులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అంటరానితనం, బాల వివాహములు, కుల వివక్ష, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ నిరోధక చట్టం మొదలగు అంశాల మీద వారికి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ఎల్. వెంకటేశ్వర్‌రావ్, ఉమేష్ ఎంపీడీవో, భవాని ఎఆర్ఐ, అలేందర్ పంచాయతీ సెక్రెటరీ,ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ, సూర్యాపేట
యాదాద్రిభువనగిరి
శనివారం | మార్చి01, 2025 | www.navatelangana.com



మూసీ మురుగు... కంపులోనే జీవనం

నవతెలంగాణ-భూదాన్‌పోచంపల్లి

మూసీ నది ఉమ్మడి నల్గొండ జిల్లాలో పోచంపల్లి మండలం నుంచి ప్రారంభం అయి వందలాది పరిశ్రమలు రసాయనాలతో కూడిన వృధా నీరు సుమారు లక్షల జనాభా డ్రెయినేజీ వాటర్ మూసీలో కలుస్తుండడంతో కంపు వాసన. ఈ వాసన వల్ల మూసిపరిహారక ప్రాంతంలో ఉన్న ప్రజలు వాసన భరించలేక పోతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



విజృంభిస్తున్న అనేక రకాల వ్యాధులు

మూసీ నీటి ద్వారా అనేక రకాల వ్యాధులు బారిన పడుతున్న ప్రజలు రోజురోజుకు మూసీ నది వివిధ రకాల పరిశ్రమలు రసాయనాల నీరు ఇందులో కలవడం వల్ల విషపూరితమై దుర్వాసనతో పాటుగా అనేక రకాల కిడ్నీ ఊపిరితిత్తులు చర్మవ్యాధులు గుండె సంబంధితవ్యాధులు సంభవిస్తూ ఉన్నాయి. ఈ దుర్వాసన నుంచి ఎప్పుడు విముక్తి కలుగుతుందోనని ఈ ప్రాంత ప్రజలు ఎదురుచూస్తున్న పరిస్థితి.

విషపూరితమైన మూసీ మురుగు నీటి ప్రక్షాలన పరివాహక ప్రాంత ప్రజల చిరకాల ఆకాంక్ష, పాలకులు ప్రభుత్వాలు మారినా.. ప్రజల ఆకాంక్ష మాత్రం తీరలేదు. గత్యంతరం లేని పరిస్థితిలో మూసీ మురికి నీటిని అన్నదాతలు సాగునీటి కోసం వాడుకుంటున్నారు. దాదాపు 2 లక్షల ఎకరాల వరకు మూసీ నీటితో సాగవుతున్నాయి. పంటలు సాగు అవుతున్నప్పటికీ అందులో కూడా విషం నిండి ఉంది దానివల్ల పంటలలో దిగుబడి రాదు. మూసి నీటితో పండిన పంట నాణ్యతలో కూడా తేడా ఉంటుంది. తద్వారా గిట్టుబాటు ధర అంతంత మాత్రమే మూసీ శుద్ధికరణ సుందరీకరణ పూర్తిస్థాయిలో జరిగితే మూసీ ప్రాంత ప్రజలకు మేలు జరుగుతుంది.

నాడు తాగునీరు.. నేడు మురుగునీరు

సుమారు 40 సంవత్సరాల క్రితం మూసీ నది నీరు త్రాగే వాళ్ళమని, నదిలో స్నానాలు చేసే వాళ్ళమని ఈ ప్రాంత ప్రజలు చెప్పుతున్నారు. హైదరాబాద్ జంట నగరాలు లక్షలాదిమంది జనాభా పెరిగిపోవడం డ్రైనేజీవల్ల కలుషితమైన వాటర్ మూసిలో కలవడం పరిశ్రమల నుండి వెలుబడిన రసాయన వ్యర్థ రసాయనాలు మూసీలో కలవడం వలన మురికి కూపంగా మారిపోయింది.

మూసీ శుద్ధికరణతో పాటు సుందరీకరణ చెయ్యాలి: కొండమడుగు నరసింహ (సీపీఐ(ఎం) రాష్ట్ర నాయకులు)

కలుషితమైన మూసీని శుద్ధికరణతో పాటు సుందరీకరణ చేస్తే ఈ ప్రాంత ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని, 40 సంవత్సరాల క్రితం త్రాగునీటి అవసరాలకు ఉపయోగపడిన మూసీ నేడు మురికి కూపంగా ఏందుకు మారిందో పాలకులే సమాధానం చెప్పాలన్నారు. 104 దేశాలలోని 258 నదులపై సైంటిస్టులు చేసిన పరిశోధనాల్లో ప్రమాదకర నదులలో మూసీ 22వ స్థానంలో ఉందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మూసీ శుద్దీకరణ చేసి ఈ ప్రాంత రైతంగానికి సాగునీరు అందించి రైతంగాన్ని ఆదుకోవాలని కమ్యూనిస్టుల పోరాట ఫలితంగానే పిలాయిపల్లి కాలువ గూడూరు అంజిరెడ్డి వందల మంది రైతులతో పాదయాత్రలు అనేక ఉద్యమాలు నాలుగు రోజుల పాదయాత్ర 90 కిలోమీటర్లు రూ. 23 కోట్ల 52 లక్షల కాల్వ పనులు ప్రారంభం భిలాయిపల్లి కాలువ సాధించడంలో కమ్యూనిస్టుల పోరాటం ద్వారా 2006 సంవత్సరంలో ఈ ప్రాంత రైతంగానికి సాగునీరు అందించాలని సీపీఐ(ఎం) నాలుగు రోజుల పాదయాత్ర 90 కిలోమీటర్లు వందలాది మందితో పాదయాత్ర నిర్వహించి ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వానికి ఈ ప్రాంత రైతంగం బాధను పాదయాత్ర ద్వారా తెలియపరచడం ద్వారానే కాంగ్రెస్ ప్రభుత్వం పిలాయిపల్లి కాలువ మరమ్మతులు కోసం రూ.23 కోట్ల 52 లక్షలను వెచ్చించి కాలువ పనులను ప్రారంభించిందన్నారు.

మూసీ ప్రక్షాలన అత్యంత అవసరం: కోట రామచంద్రారెడ్డి

మూసీ నది నీటి పక్షాలన అత్యంత అవసరం. లేకపోతే భవిష్యత్తులో పరివాహక ప్రాంతంలో జీవించడానికి నిషేధిత స్థలముగా మారుతుంది. మూసీ ప్రాంతంలో నివసిస్తున్న ప్రజలకు ముందస్తుగానే ఇండ్లు నిర్మించి ఇవ్వడంతో పాటు వా జీవనోపాధికి అవసరమైన ఆర్థిక సహకారం ప్రభుత్వం అందించాలి.

నూతన పెన్షన్లు, రేషన్ కార్డులు మంజూరు చేయాలి

నవతెలంగాణ-ఆలేరుటౌన్



నూతన పెన్షన్, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లను వెంటనే మంజూరు చేయాలని సీపీఐ(ఎం) ఆలేరు మండల కార్యదర్శి దుంపటి వెంకటేష్ అన్నారు. సీపీఐ(ఎం) మండల కమిటీ సమావేశం సీనియర్ నాయకులు నల్లమాస తులసయ్య అధ్యక్షతన శుక్రవారం నిర్వహించారు. ఈ సమావేశంలో దూపటి వెంకటేష్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఏర్పడి దాదాపు 15 నెలలు కావస్తున్నా ఎన్నికల హామీల్లో భాగంగా ఆరు గ్యారంటీలలో దాదాపు 418 రకాల హామీలను కాంగ్రెస్ అధికారంలోకి వస్తే అమలు చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిందన్నారు. ఎన్నికల్లో గెలిచి 15 నెలల కాలం అయ్యిందని హామీలలో భాగంగా ఉచిత బస్సు సౌకర్యం పూర్తిగా అమలు చేస్తూ, మిగతా గ్యారంటీల్లో పూర్తిగా అమలు చేయలేని పరిస్థితి ఉన్నదని పేర్కొన్నారు. గ్రామాలలో పెన్షన్స్ మంజూరు గాక దాదాపు రెండు సంవత్సరాల కాలమైంది, అర్హత కలిగిన పేద ప్రజలు ఆశగా ఎదురు చూస్తున్నారని, పెన్షన్సను డబుల్ చేస్తామన్న హామీని ఇచ్చి ఇంతవరకు చేయలేదని వెంటనే అర్హత కలిగిన పేద ప్రజలకు నూతన పెన్షన్లు మజురు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పేదలందరికీ ఇండ్లు,ఇండ్ల స్థలాలు ఇవ్వాలని, రేషన్ కార్డులు లేని పేద ప్రజలు నూతనంగా రేషన్ కార్డులు మంజూరు కాక గత 10 సంవత్సరాలుగా ఎదురు చూస్తూ అర్ధాకలితో అలమటిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శ వర్గ సభ్యులు జూకంటి పౌలు, పిక్క గణేష్, సంగిరాజు, మిట్ట శంకరయ్య, సత్యరాజయ్య పాల్గొన్నారు.

తాగునీటిని పొదుపుగా వాడుకోవాలి

నవతెలంగాణ-మర్రిగూడ

మిషన్ భగీరథ తాగునీటిని పొదుపుగా వాడుకోవాలని క్వాలిటీ కంట్రోల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బి.యాదయ్య అన్నారు.తాగునీటిపై స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా శుక్రవారం మండలంలోని కుదాభక్షపల్లి గ్రామాన్ని సందర్శించిన సందర్భంగా ఆయన మాట్లాడారు.తాగునీటిని పొదుపుగా ఎలా వాడుకోవాలో స్వయంగా ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం ఆయన రికార్డులను పరిశీలించి సంబంధిత అధికారులు,సిబ్బంది పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు.ఆయన వెంట క్వాలిటీ కంట్రోల్ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పి.నాగరాజు, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ వెంకటేశ్వర్లు,పంచాయతీ కార్యదర్శి యూసుఫ్,మిషన్ భగీరథ సిబ్బంది పాల్గొన్నారు.

చండూరు జాతర కరపత్రాలు విడుదల

నవతెలంగాణ-చండూరు

ఈ నెల 4 నుండి 9వ తేదీ వరకు చండూరు జాతర ఉత్సవాలు జరగనున్నాయి. ఇందుకు సంబంధించిన కరపత్రాలను శుక్రవారం శ్రీ మార్కండేశ్వర స్వామి దేవాలయంలో జరిగిన సమావేశంలో విడుదల చేశారు. ఈ నెల4న శ్రీ పార్వతీ పరమేశ్వరుల కళ్యాణం, 6న గాయత్రి యజ్ఞం, 7న విమాన రథోత్సవం, 8న అగ్నిగుండాలు, 9న శ్రీ భూ,నీళా సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవంతో ఉత్సవాలు ముగియనున్నాయి. దేవాలయ చైర్మన్ రావిరాల నగేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో కోమటి వీరేశం, గుర్రం బిక్షమయ్య, పులిపాటి ప్రసన్న, గుంటి వెంకటేశం ,గంజి శ్రీనివాసులు, చిట్టిప్రోలు వెంకటేశం, చెరుపల్లి వెంకటేశం,చెరుపల్లి అంజయ్య, రావిరాల నగేష్ ,కోడి వెంకన్న, కోడి శ్రీనివాసులు,రాపోలు వెంకటేశం జూలూరు వెంకటేశం,తిరందాసు శ్రీనివాసులు, దుస్స గణేష్, సంగెపు మల్లేష్, రాపోలు ప్రభాకర్, గుంటి యాదగిరి, గంజి గంగాధర్, అశోక్, కలిమికొండ కిరణ్, చిలుకూరి మణికుమార్, బొల్ల శ్రీకాంత్, తిరందాసు భాస్కర్,గంజి భిక్షం, చెరుపల్లి సాయి, ఏలే శ్రీనివాసులు, ఆలయ పూజారులు గుర్రం సత్యనారాయణ,చెరుపల్లి వెంకటేశం పాల్గొన్నారు.

రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో పుస్తకాల పంపిణీ

నవతెలంగాణ-భువనగిరి

మండలంలోని అనంతర గ్రామంలో మహాత్మా గాంధీ జ్యోతిబాపూలే బీసీ సంక్షేమ గురుకుల పాఠశాలలో ఐఐటి, ఎన్ఈఈటి, సివిల్స్ ఫౌండేషన్ పుస్తకాలను రోటరీయన్ డాక్టర్ బొజ్జ సూర్యనారాయణ రెడ్డి రోటరీయన్ ఎండి రహీం సంయుక్త దాతృత్వంలో రోటరీ క్లబ్ భువనగిరి వారు శుక్రవారం విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా రోటరీ క్లబ్ అధ్యక్షులు కరిపే నర్సింగరావు మాట్లాడుతూ విద్యార్థులు పుస్తకాలను ఉపయోగించుకొని ఉన్నత స్థాయికి రావాలన్నారు. రోటేరియన్ బొజ్జ సూర్యనారాయణరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు ప్రణాళిక బద్ధంగా, క్రమశిక్షణతో, ఇష్టపూర్వకంగా మనసుపెట్టి ఈ పుస్తకాలను చదివితే వారు అనుకున్న లక్ష్యాలను సాధించగలుగుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ జెల్ల స్వప్న , క్లబ్ మాజీ అధ్యక్షులు శెట్టి బాలయ్య యాదవ్, గడ్డం జ్ఞాన ప్రకాష్ రెడ్డి, బండారు శ్రీనివాసరావు, ఎన్నిక అధ్యక్షులు పలుగుల ఆగేశ్వరరావు క్లబ్ సీనియర్ సభ్యులు గౌలికారు కిషన్ జి, కోమటిరెడ్డి మోహన్ రెడ్డి పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

కలిసికట్టుగా పోరాడుదాం

నవతెలంగాణ-మోత్కూర్

మోత్కూరు మండల జర్నలిస్టులకు గత ప్రభుత్వం ఇచ్చిన ఇండ్ల స్థలాల విషయంలో ఉన్న సమస్యలను పరిష్కరించుకొని వాటి సాధనకు జర్నలిస్టులందరూ కలిసికట్టుగా పోరాడదామని టీయూడబ్ల్యూజే యూనియన్ జిల్లా మాజీ కార్యదర్శి, జిల్లా అక్రిడేషన్ కమిటీ సభ్యులు వెలిమినేటి జహంగిర్ అన్నారు. శుక్రవారం మోత్కూరు మున్సిపల్ కేంద్రంలో టీయూడబ్ల్యూజె (ఐజెయూ) నూతన సభ్యత్వ నమోదు కార్యక్రమం జిల్లా సంయుక్త కార్యదర్శి దబ్బెటి సోంబాబు గౌడ్ నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో జహంగీర్ మాట్లాడారు. ఇండ్ల సమస్యపై ఎమ్మెల్యే సామెల్ దృష్టికి తీసుకెళ్లి అర్హులందరికీ ఇండ్ల స్థలాలు ఇప్పించేందుకు యూనియన్ తరపున కృషి చేస్తామన్నారు. ఈ సందర్భంగా 24 మంది జర్నలిస్టులకు సభ్యత్వాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ సీనియర్ సభ్యులు కాయితాల నర్సిరెడ్డి, ఎస్ ఎన్ చారి, మండల కమిటీ ప్రతినిధులు ఎం డి షాకీర్, సి హెచ్ అనిల్ , కె సైమన్, ఆకవరం శ్రీనివాసులు, గుండు ప్రసాద్, మాశెట్టి వెంకన్న, గంట శ్రీనివాస్ రెడ్డి, ధబ్బేటి రమేష్, గాదేనబోయిన నాగరాజు, వారాల నరేష్, పోచం కన్నయ్య, నర్రె సురేష్, ముషం శ్రీను, బుంగపట్ల యాకయ్య, గోవర్ధన్ రెడ్డి, సూరారం నర్సింహా, వెంకన్న, రాజేష్ పాల్గొన్నారు.

విద్యార్థులు కష్టపడి చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలి


నవతెలంగాణ-మద్దిరాల

విద్యార్థులు కష్టపడి చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలని అశోక చక్రవర్తి ఫౌండేషన్ అధ్యక్షులు అశోక్ యాదవ్ అన్నారు.శుక్రవారం మండల కేంద్రంలోని కస్తూరిభా గాంధీ బాలికల గురుకుల విద్యాలయంలో తన పుట్టిన రోజు పురస్కరించుకొని 70 మంది విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, పెన్నులు, స్కేళ్లు, పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో అశోక చక్రవర్తి ఫౌండేషన్ సభ్యులు పులిగిల్ల లింగన్న, మూడ్ మోహన్ నాయక్, పులిగిల్ల రాజు,మరికంటి అశోక్, ప్రిన్సిపల్ తేజశ్రీ, టీచర్లు సరిత, షాహెరా, రాజేశ్వేరి, ధనలక్ష్మి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి కల్యాణ మహోత్సవం

పట్టు వస్త్రాలు సమర్పించిన ఎమ్మెల్యే వేముల దంపతులు

నవతెలంగాణ-రామన్నపేట



మండలంలోని నిదానపల్లి గ్రామంలో మల్లన్న గుట్టపై మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలలో భాగంగా శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి కళ్యాణ మహోత్సవం గురువారం రాత్రి భక్తిశ్రద్ధలతో బేతోజు సత్యనారాయణ శాస్త్రి, శశిధర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేముల వీరేశం పుష్ప దంపతులు స్వామి వార్లకు పట్టు వస్త్రాలను సమర్పించారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు. శుక్రవారం వేకువ జామున గుట్టపై అగ్నిగుండాల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రామన్నపేట మండలంలోని వివిధ గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని కల్యాణ మహోత్సవాన్ని తిలకించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం, పుష్ప, దేవస్థాన ఉత్సవ కమిటీ చైర్మన్ చల్ల బిక్షం యాదవ్, మాజీ సర్పంచ్ గుత్తా నరసింహారెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సిరిగిరెడ్డి మల్లారెడ్డి, టిపిసిసి అధికార రాష్ట్ర ప్రతినిధి మేడి రవిచంద్ర, నాయకులు మందడి ప్రభాకర్ రెడ్డి, గంగుల వెంకట రాజారెడ్డి, కొండ బుచ్చిబాబు, వెంకటేష్, కొండ మల్లేష్ పాల్గొన్నారు.

శ్రీ కల్యాణ వెంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు

నవతెలంగాణ-డిండి

శ్రీ కల్యాణ వెంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు డిండి మండలం దాసరినెమలిపురం గ్రామంలో ఈ నెల 2 నుండి 6 వరకు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నట్లు దేవాలయ చైర్మెన్ గంగడి వెంకట్‌రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. 4వ తేదీన ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నము 1-00 వరకు పుష్పగిరి నేత్ర వైద్యశాల సికింద్రాబాద్, ఎలిమినేటి మాధవరెడ్డి నేత్ర వైద్యశాల దేవరకొండ వారి ఆధ్వర్యంలో స్థానిక గ్రామపంచాయితీ కార్యాలయం ఆవరణలో ఉచిత నేత్ర పరీక్షలు, వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

అన్నదాన కార్యక్రమం

నవతెలంగాణ-మర్రిగూడ



మండల కేంద్రంలోని శ్రీ భవాని రామలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా శుక్రవారం మండల కేంద్రానికి చెందిన శాశ్వత అన్నదాతలు మర్రిగూడ టౌన్ మాజీ సర్పంచ్ మాస నీలిమ చంద్రశేఖర్ దంపతులు,కర్నాటి రాజమణి రామయ్య దంపతులు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ సభ్యులు పొనుగోటి అంజన్ రావు,ఎల్ వి శర్మ,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రవీందర్ రావు హాజరయ్యారు.ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని అన్నదాన కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో బాలయ్య, శేఖర్, వెంకటయ్య, భాస్కర్,సైదులు,లోకేష్,కృష్ణ,సంతు,గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభం

నవతెలంగాణ-నాగార్జునసాగర్

నంది కొండ మున్సిపాలిటీ పరిధిలోని హిల్ కాలనీలో కమలా నెహ్రూ ఆస్పత్రి ప్రాంగణంలో శుక్రవారం 'జమ్.. జమ్' చలివేంద్రాన్ని స్థానిక ముస్లిం సోదరులు ప్రారంభించి మతసామరస్యానికి ప్రతిగా నిలిచారు. ఎండలు మండిపోతూ ఉండటంతో ఎండల్లో తిరిగి దాహంతో ఇబ్బంది పడుతున్న ప్రజలకు, ఆస్పత్రికి వచ్చే రోగుల ఈ చలివేంద్రం దాహార్తిని తీరుస్తుంది తీరుస్తుంది. జమ్ జమ్ చలి వేంద్రాన్ని ఏర్పాటు చేసి ప్రజల దాహార్తిని తీరుస్తున్న వీరికి స్థానిక ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. గతంలో రంజాన్ మాసం సందర్భంగా ప్రతిరోజు మజ్జిగను అందివ్వటం జరిగిందని స్థానికులు తెలిపారు. ఎండల నుంచి ఉపశమనం పొందడానికి చలివేంద్రాలు ఎంతో ఉపయోగపడుతున్నాయని అన్నారు.

టైలర్లకు సన్మానం

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

నార్కెట్‌పల్లి పట్టణంలో గల టైలర్ షాప్ యజమానులను టైలర్స్ ని శుక్రవారం టైలర్స్ డే సందర్భంగా కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు జేరిపోతుల భరత్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించడం జరిగింది ఈ కార్యక్రమంలో శివ టైలర్స్ మేడిగా రమేష్ చేతన్ టైలర్స్ చిట్యాల శ్రీనివాస్ రమేష్ టైలర్స్ రమేష్ నవీన్ టైలర్స్ రేణికుంట్ల నవీన్‌కుమార్ ఆదిమూలం శ్రీను వీరబాబు రేణికుంట్ల వరమ్మ చిట్యాల పద్మ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థినులకు వీడ్కోలు కార్యక్రమం

నవతెలంగాణ-నల్లగొండ

నల్లగొండ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల లో బిఎస్‌సి ఫిజికల్ సైన్సు విద్యార్థినులు ప్రథమ సంవత్సరం విద్యార్థినులకు స్వాగతం , తృతీయ సంవత్సరం విద్యార్థినులకు వీడ్కోలు కార్యక్రమం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఇంచార్జి ప్రిన్సిపాల్ సుదర్శనరెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ కే. శ్రీనివాస్ మరియు మంజుల గారు వివిధ శాఖల అధిపతులు అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు . విద్యార్థినులు తమ అట పాటలతో సభను అలరించారు.

కీతవారిగూడెంను మండలంగా ప్రకటించాలి

నవతెలంగాణ-గరిడేపల్లి

మండలంలోని కీతవారిగూడెం గ్రామాన్ని మండల కేంద్రంగా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం అఖిలపక్ష సమావేశం నిర్వహించారు. మండల కాంగ్రెస్ మైనార్టీసెల్ అధ్యక్షులు షేక్ చాంద్ మియా అధ్యక్షతన జరిగిన సమావేశంలో మాట్లాడుతూ కీతవారిగూడెం గ్రామం కేంద్రంగా 14 గ్రామపంచాయతీలను కలిపి మండల కేంద్రంగా ప్రభుత్వం ఏర్పాటు చేయాలని కోరారు. 14 గ్రామ పంచాయతీలకు సమాన దూరంలో మిర్యాలగూడ కోదాడ ప్రధాన రహదారిపై కీతవారిగూడెం ఉందని దీనిని దృష్టిలో పెట్టుకొని వెంటనే మండల కేంద్రముగా ప్రకటించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ విషయంపై మార్చి ఆరవ తేదీన ఉదయం 10 గంటలకు కీతవారిగూడెం సత్యసాయి కళ్యాణమండపంలో 14 గ్రామ పంచాయతీల పరిధిలో ఉన్న అఖిలపక్ష నాయకులతో సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని ఈ సమావేశానికి అన్ని గ్రామాలకు చెందిన నాయకులు గ్రామ పెద్దలు పాల్గొని తీర్మానంలో భాగస్వాములు కావాలని ఆయన కోరారు. అఖిలపక్ష సమావేశం అనంతరం మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి దృష్టికి ఈ విషయాన్ని తీసుకు వెళ్తామని తెలిపారు. కార్యక్రమంలో కీత సోమయ్య, నర్సింగ్ వెంకటేశ్వర్లు, తుమ్మల సైదులు, పోలంపల్లి ఆనంద్ బాబు, నర్సింగ్ అంజయ్య, నర్సింగ్ నాగ సైదులు, బాదే నరసయ్య, బొల్లేపల్లి సైదులు, బొల్లేపల్లి శ్రీను, కొమర్రాజు నాగయ్య, బండారు సైదులు, బండారు బిక్షం, బండారు అంజయ్య, పిడమర్తి సాయి పాల్గొన్నారు.

రైతుల పట్ల ప్రభుత్వం చిత్తశుద్ధితో వ్యవహరించాలి

- రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు కంబాల శ్రీనివాస్

నవతెలంగాణ-హుజూర్‌నగర్



రైతుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం బాధ్యతాయుతంగా చిత్తశుద్ధితో వ్యవహరించాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు కంబాల శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వం రైతులను మభ్యపెట్టి మోసం చేసిందని అందువల్లనే బీఆర్ఎస్ ప్రభుత్వానికి ప్రజలు ఎన్నికల్లో గుణపాఠం చెప్పారన్నారు. ప్రస్తుత ప్రభుత్వం కూడా రైతులకు మిర్చికి కనీసం మద్దతు ధర, రైతుబంధు, సన్న రకం వడ్లకు బోనస్ తదితర విషయాలలో అశ్రద్ధగా వ్యవహరిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు జడ శ్రీనివాస్, సిపిఐ పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు, ఎల్లావుల రమేష్, జక్కుల రమేష్, సుందరి పద్మ, ఎల్లావుల ఉమా, చక్రాల స్టాలిన్ తదితరులు పాల్గొన్నారు.

సీవీ రామన్ స్ఫూర్తితో విద్యార్థులు రాణించాలి



నవతెలంగాణ-తిరుమలగిరి

శాస్త్ర సాంకేతికతలో దేశ ఔన్నత్యాన్ని చాటి చెప్పిన సివి రామన్ స్ఫూర్తితో విద్యార్థులు పరిశోధనలో రాణించే నూతన అంశాలను ఆవిష్కరించాలని సైన్స్ ఉపాధ్యాయులు భరత చారి అన్నారు. జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని తిరుమలగిరి మండల కేంద్రంలోని మోడల్ స్కూల్ అనంతారం లో ప్రిన్సిపాల్ సంజీవ్ కుమార్ ఆదేశానుసారం జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా వైస్ ప్రిన్సిపాల్ క్రాంతి కిరణ్ సివి రామన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ దేశ అభివృద్ధి సైన్స్ పై ఆధారపడి ఉంటుందన్నారు. సైన్సు ఉపాధ్యాయులు భరత చారి మాట్లాడుతూ భారత భౌతిక శాస్త్రవేత్త డాక్టర్ చంద్రశేఖర వెంకట రామన్ 1928లో ఫిబ్రవరి 28న రామన్ ఎఫెక్ట్ ను కనుగొన్నందుకు గుర్తుగా ప్రతి సంవత్సరం 2009 నుండి భారతదేశం అంతట జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఎంతో ఉత్సాహంగా జరుపుకుంటారని అన్నారు. అనంతరం విద్యార్థులు విజ్ఞాన ప్రదర్శనలు, బాలబాలికల సైన్స్ ప్రయోగాలు, సౌరశక్తి విద్యుత్ ఉపకరణాలు, వాటర్ ప్యూరిఫైయర్, జెసిపి, పవర్ జనరేటర్ లాంటి ప్రదర్శనలు ఉపాధ్యాయులందరినీ ఆకట్టుకున్నాయి. ప్రతిభ కనబరిచిన విద్యార్థులందరికీ ఉపాధ్యాయులు బహుమతుల ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నకిరేకల్ : విజ్ఞాన శాస్త్రంతోనే మానవ వికాసం సాధ్యమవుతుందని, సైన్స్ మానవాళిని మూఢనమ్మకాలకు దూరం చేస్తుందని మండల విద్యాధికారి మేక నాగయ్య అన్నారు. పాఠశాల సైన్సు ఉపాధ్యాయులు పండుగ తిరుమలయ్య, నర్రా వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో పాఠశాలలో సైన్స్ సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు సైన్స్ పట్ల మక్కువ పెంచుకున్నట్లయితే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందన్నారు. సందర్భంగా పాఠశాల విద్యార్థులు రూపొందించిన పలు ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా విద్యార్థులకు క్విజ్ ,ఉపన్యాస పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ప్రజ్ఞాపురం వెంకన్న, మోసంగి హరీష్ చంద్ర, మార్త రాములు, సాగర్ల సత్తయ్య, లొట్లపల్లి కోటయ్య, నూకల జానయ్య పాల్గొన్నారు.

పెద్దవూర : మండలం పెద్దవూర, వెల్మ గూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పాత్రుని వలసలో ప్రధానోపాధ్యాయులు తరిరాము,చెదెళ్ల శ్రీనివాస్ అధ్యక్షతన జాతీయ సైన్స్ దినోత్సవం ఘనంగా జరిగినది. ముందుగా సి .వి. రామన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులరొపచారు. అనంతరం ఈ సందర్భంగా పాఠశాలలో పలు రకాల విజ్ఞాన శాస్త్ర ప్రదర్శనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నాగార్జునసాగర్ : నాగార్జునసాగర్ హిల్ కాలనీలోని సెయింట్ జోసెఫ్ పాఠశాలలో శుక్రవారం జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్న ఈ కార్యక్రమంలో విద్యార్థులు శాస్త్రీయ, సాంకేతిక కార్యకలాపాలను వివరించడానికి, ప్రాథమిక శాస్త్రాలలో కొన్ని అంశాలను ప్రదర్శించడానికి అనేక శాస్త్రీయ ప్రదర్శనలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిస్టర్ లలిత మాట్లాడుతూ జాతీయ సైన్స్ దినోత్సవం యొక్క ప్రాముఖ్యతను తెలియజేస్తూ, ప్రొఫెసర్ సి.వి. రామన్ నోబెల్ బహుమతిని గెలుచుకోవడానికి దారితీసిన రామన్ ఎఫెక్ట్ యొక్క ఆవిష్కరణను గురించి తెలియజేశారు. సైన్స్ డేలో అన్ని సబ్జెక్టుల నుంచి వివిధ నమూనాలు ప్రదర్శించారని విద్యార్థులు సమాజానికి దిక్సూచిలాఎదగటానికి ఇవి ఉపయోగపడతాయని అన్నారు .ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ సిస్టర్ మల్లవరపు మత్తిన, సిస్టర్ క్లారా, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



చండూరు : సైన్స్ తోనే దేశం అభివృద్ధి జరుగుతుందని, విద్యార్థులు సైన్స్ పట్ల ఆసక్తిని పెంచుకోవాలని ట్రస్మా జిల్లా అధ్యక్షుడు, గాంధీజీ విద్యాసంస్థల చైర్మెన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు అన్నారు. శుక్రవారం జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక మున్సిపాల్ కేంద్రంలోని గాంధీజీ విద్యాసంస్థలలో ఏర్పాటు చేసిన సైన్స్ ఫెయిర్ కార్యక్రమంలో పాల్గొని సర్ సి.వి. రామన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, సైన్స్ ఫెయిర్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. విద్యార్థులు పలు విధాల సైన్స్ ప్రయోగాలను ప్రదర్శించారు. విద్యార్థులకు క్విజ్ పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ కోడి శ్రీనివాసులు మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగి ఉన్న నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు సైన్స్ ఫెయిర్ ఎంతగానో ఉపయోగపడతుందని అన్నారు. అనంతరం సైన్స్ ప్రయోగాలు ప్రదర్శించిన విద్యార్థులకు, క్విజ్ పోటీలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో గాంధీజీ విద్యాసంస్థల డైరెక్టర్ సరికొండ వెంకన్న, ప్రిన్సిపల్స్ సత్యనారాయణమూర్తి, పులిపాటి రాధిక, కందుల కృష్ణయ్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మంత్రివర్గంలో మాదిగలకు అవకాశం కల్పించాలి

నవతెలంగాణ-రామన్నపేట

32 లక్షల జనాభా ఉన్న మాదిగలకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర మంత్రివర్గంలో మరో ఇద్దరు మాదిగలకు మంత్రులుగా తక్షణమే అవకాశం కల్పించాలని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు నోముల చిరంజీవి కోరారు. శుక్రవారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాబోయే ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఇద్దరు మాదిగ సామాజిక వర్గానికి చెందిన ఎమ్మెల్సీలకు అవకాశం కల్పించాలని కోరారు. మార్చి1న ఎమ్మార్పీఎస్ ఉద్యమంలో అమరులైన వ్యక్తులకు ప్రతి మండల కేంద్రంలో మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు నివాళులర్పించనున్నట్లు ఆయన తెలిపారు. ప్రతి ఒక్క ఎమ్మార్పీఎస్ కార్యకర్త వారి మండల కేంద్రం, గ్రామాలలో అమరులైన వారికి నివాళులర్పించాలని సూచించారు.

నివాళులు, ఆర్థిక సాయం

నవతెలంగాణ-రామన్నపేట



మండలంలోని భోగారం గ్రామానికి చెందిన మేడి సుగుణమ్మ మృతి చెందడంతో గ్రామ మాజీ సర్పంచ్ అంతటి పద్మరమేష్ శుక్రవారం సుగుణమ్మ భౌతిక కాయాన్ని సందర్శించి, పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.10 వేలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. నివాళులర్పించిన వారిలో మేడి కృష్ణ, నాయకులు తదితరులు ఉన్నారు.

ప్రభుత్వ వసతి గృహంలో హెల్త్ క్యాంపులు

నవతెలంగాణ-మోటకొండూరు

జిల్లా కలెక్టర్, జిల్లా వైద్య అధికారి ఆదేశానుసారం మండలంలోని విద్యార్థులకు హెల్త్ క్యాంపులను మహాత్మా జ్యోతీరావు పూలే బాలికల గురుకుల హాస్టల్, ఎస్సీ బాలుర వసతి గృహం మరియు బాలుర అర్బన్ రెసిడెన్షియల్ (చందేపల్లి)లో నిర్వహించామని డా. కె.విజయ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శవాణి, హారిక, పార్వతమ్మ, జి నరసింహ, యాకయ్య, నిర్మల, అరుణ అశా కార్యకర్తలు, సిబ్బంది ఎంపీడీఓ ఇందిర స్పెషల్ ఆఫీసర్ ఎన్ శ్రీధర్ జి రమేష్ వార్డెన్ పాల్గొన్నారు.

ఊరూరా ఎర్రజెండా

- **సీపీఐ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు**

నవతెలంగాణ-బొమ్మలరామారం



రానున్న స్థానిక ఎన్నికల్లో ఊరూర ఎర్రజెండా ఎగరేయాలని యాదాద్రి భువనగిరి జిల్లా సీపీఐ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు అన్నారు. శుక్రవారం మండలంలోని కేకే తండాలో సీపీఐ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి హాజరై జండా ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. గ్రామాలకు ప్రభుత్వం రోడ్లు మరమతులు చేయాలని, ప్రతి గ్రామంలో ఇండ్లు నిర్మాణం చేయాలని రేషన్ కార్డులు ప్రభుత్వం ఇచ్చి ఆదుకోవాలని కోరారు. జిల్లా సహాయ కార్యదర్శి బోలాగని సత్యనారాయణ మాట్లాడుతూ.. పేదల పక్షాన ఎర్ర జెండా అండగా గిరిజన తండాల్లో ప్రభుత్వం అభివృద్ధి చేయాలని అన్నారు. ఎర్రజెండా గిరిజనులకు ఎల్లవేళలా అండగా నిలుస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి అన్నేమైన వెంకటేశం,తెలంగాణ ప్రజానాట్యమండలి రాష్ట్ర కమిటీ సభ్యులు పిట్టల శంకర్, గ్రామ శాఖ కార్యదర్శి లవడియా బుజ్జి ,ఎనగళ్ల రాజప్ప, పల్లపు మల్లేష్ ,తుమ్మల జయమ్మ, ఏడు జెర్ల ,సాయిలు, లక్ష్మ నాయక్, తదితరు నాయకులు పాల్గొన్నారు.

సిరిపురంలో ఘనంగా రథోత్సవం

నవతెలంగాణ-రామన్నపేట

మండలంలోని సిరిపురం గ్రామంలో శ్రీ పార్వతీ పరమేశ్వర దేవస్థానం కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం మహన్యాస రుద్రాభిషేకం, గ్రామ పురవీధుల్లో రథోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. అంగరంగ వైభవంగా పురవీధుల్లో పార్వతి పరమేశ్వరుల ఉత్సవ విగ్రహాలను రథంపై ఊరేగించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు రాపోలు నరసింహ, మాజీ ఎంపీటీసీ బడుగు రమేష్, ఆలయ కమిటీ చైర్మన్ రాపోలు రమేష్, ధర్మకర్తలు సూదిని చంద్రారెడ్డి, బలుగూరి లింగస్వామి, మామిడి చందన, కొంగరి జంగయ్య, రాపోలు అమరేందర్, సంగిశెట్టి గణేష్, సింగం నరసింహ, అప్పం గణేష్, మామిడి పెంటయ్య, ఏలే కృష్ణ, కొంగరి వెంకటేశం, దంతూరి యాదగిరి, రాపోలు మనోజ్, నిమ్మల శీను, అర్చకులు అప్పం పృథ్వీరాజ్, భక్తులు పాల్గొన్నారు.

సుగుణమ్మ కుటుంబానికి ఆర్థిక సాయం

నవతెలంగాణ-రామన్నపేట

మండలంలోని బోగారం గ్రామానికి చెందిన మేడి సుగుణమ్మ మృతి చెందడంతో శనివారం కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కునూరు సాయికుమార్ గౌడ్ సు సుగుణమ్మ భౌతిక కాయాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆమె అంతిమయాత్రలో పాల్గొని పదివేల రూపాయల ఆర్థిక సహాయం అందజేసి కుటుంబ సభ్యులను పమర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి మేడి రామలింగం, కృష్ణ, నాయకులు ఉన్నారు.

ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం



నవతెలంగాణ-చౌటుప్పల్

చౌటుప్పల్ పట్టణకేంద్రంలోని చందన పాఠశాలలో శుక్రవారం జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ అవ్వారు రామేశ్వరి సీవీ.రామన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం సైన్స్ ఫెయిర్‌ను ఆమె ప్రారంభించారు. విద్యార్థులు తయారుచేసిన వివిధ సైన్స్ నమూనాలను తిలకించి, అభినందించారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయినులు కె.స్వప్న, గీత, రేణుక, పద్మ, అర్చన, జగదీశ్వరి, రమ, శ్రీలత, దీప, లావణ్య, పూజిత పాల్గొన్నారు.



ఆత్మకూరు:

జాతీయ సైన్స్ దినోత్సవ సందర్భంగా శుక్రవారం మండల కేంద్రంలోని సరస్వతి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలోని సుమారు 80 మంది విద్యార్థులు విజ్ఞానాత్మక సైన్స్ పరికరాలను ప్రదర్శించి వాటి ఉపయోగాలను తెలియజేశారు. పాఠశాలలో నిర్వహించిన సైన్స్ ఫెయిర్ ను యుపిఎస్, బ్రిలియంట్ పాఠశాలల విద్యార్థులు సందర్శించి ప్రదర్శలను తిలకించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ పంజాల నర్సయ్య వైస్ ప్రిన్సిపల్ కొమిరిశెట్టి ఐలయ్యఉపాధ్యాయులు ఎండి యాసీన్, చెరుకు విష్ణు, సుధాకర్, సంతోష, మాధవి, లలిత, మహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

చౌటుప్పల్ రూరల్ :

చౌటుప్పల్ మండలం ఎల్లంబావి గ్రామంలోని ప్రగతి ఉన్నత పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ సయ్యద్ మాట్లాడుతూ రామన్ ఎఫెక్ట్‌ను కనిపెట్టిన సీవీ రామన్ తన పరిశోధనా ఫలితాన్ని ధ్రువీకరించిన రోజు ఫిబ్రవరి 28 అని తెలిపారు.దీంతో ఆరోజునే ప్రతి సంవత్సరం నేషనల్ సైన్స్ డే గా జరుపుకుంటామని, భారత గడ్డపైనే చదువుకుని, తలమానికమ్మైన పరిశోధనలు జరిపి భౌతికశాస్త్రంలో మొట్టమొదటి నోబెల్ బహుమతి పొందిన ఆసియా శాస్త్రవేత్త అని విద్యార్థులకు సయ్యద్ వివరించారు. సైన్స్ డే సందర్భంగా విద్యార్థులు చేసుకొచ్చినటువంటి చంద్రయాన్-3, ఏఐ ఇంటెలిజెన్స్, సోలార్ సిస్టం, డైజెస్టివ్ సిస్టం, సీడ్ జనరేషన్, వాల్కనో, వాటర్ సైకిల్ మొదలైన ప్రాజెక్టులు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం పాల్గొన్నారు.

రామన్నపేట :

మండల కేంద్రంలోని క్రిష్ణవేణి టాలెంట్ స్కూల్లో శుక్రవారం నేషనల్ సైన్స్‌డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు విజ్ఞాన, శాస్త్ర, సాంకేతిక, పర్యావరణ, భౌగోళిక, వాతావరణ సంబంధిత అంశాలపై వినూత్నమైన ప్రయోగాలు చేసి ప్రదర్శించి, తమ ప్రతిభా నైపుణ్యాలను చాటుకున్నారు. ఉత్తమ సైన్స్ ప్రదర్శనలు చేసిన విద్యార్థులను పాఠశాల కరెస్పాండెంట్ గంగుల నరేందర్ రెడ్డి, ప్రిన్సిపాల్ బి. యాదగిరి అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు మురళి, రషీద్, నరేష్, శ్రీనివాస్, ప్రవీణ్, జానకి, ఉమారాణి, మహాలక్ష్మి, లావణ్య, వినోద, ఫారియా, పూనమ్, విజయలక్ష్మి శ్రావణి, మమత, మానస, కరుణ ఉన్నారు.

భువనగిరి కలెక్టరేట్ :

భువనగిరి మండల పరిధిలో యుపిఎస్ స్కూల్ ఆధ్వర్యంలో నేషనల్ సైన్స్ డే నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బీఆర్ఎస్ జిల్లా నాయకులు డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ హాజరై మాట్లాడారు. సైన్స్ ఫెయిర్‌తో విద్యార్థులకు మంచి ఉపయోగం జరుగుతుందని, విద్యార్థులు ఇటువంటి కార్యక్రమంలో పాల్గొనడం వల్ల వారిలో వున్న నైపుణ్యాన్ని ప్రదర్శించవచ్చు అన్నారు. విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.

భూదాన్ పోచంపల్లి :

మున్సిపల్ పట్టణ కేంద్రంలోని శాంతినికేతన్ పాఠశాల సరస్వతి విద్యా మందిర్.గౌతమి హై స్కూల్లో కృష్ణవేణి పాఠశాల విద్యార్థినీ విద్యార్థులు సైన్స్ ఎక్సురిమెంట్స్ ఘనంగా.నిర్వహించుకోవడం జరిగింది .ప్రత్యేక ఆకర్షణగా రోబో, బ్లడ్ సర్కులేటరీ సిస్టం, వాటర్ సైకిల్ ,అనిమల్ సెల్ ,యునామి సెల్, ప్లాంట్ సెల్ ,హెయిర్ పొల్యూషన్,ఫోటోరియస్తేసిస్, న్యూరాన్, సోలార్ సిస్టం, బయోడైవర్సిటీ, నేషనల్ పార్క్ ,స్టైల్ ఆఫ్ లార్వా ,మంకీ గన్, మైక్రోస్కోప్, ఎర్త్ క్వేక్ అలారం, ఫస్ట్ ఎయిడ్ బాక్స్, ప్రదర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల కరెస్పాండెంట్లు సింగబోయిన సత్యనారాయణ వంగూరి పాండు ఎడ్ల తిరుమలరెడ్డి రావుల జంగయ్య ఉత్తమ సైన్స్ ఎక్సురిమెంట్ కనబరిచిన విద్యార్థులకు బహుమతి ప్రదానం చేశారు.

బొమ్మలరామరం :

మండలంలోని మర్యాల, జలాల్ పూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల శుక్రవారం ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు నిర్వహించుకోవడం జరిగిందని ప్రధానోపాధ్యాయురాలు పగిడిపల్లి నిర్మల జ్యోతి తెలియజేశారు.ఇందులో పాఠశాల విద్యార్థులు తయారుచేసిన వివిధ రకాలైనటువంటి సైన్సు ప్రయోగాలు సైన్స్ పరికరాలను ప్రదర్శించి వివరించడం జరిగింది.దత్తాచారి తయారు చేసినటువంటి మినీ మైక్రోస్కోప్ , హైడ్రాలిక్ లిఫ్టింగ్ పరికరము చరణ్య శ్రీ కెల్లిడియోస్కోప్, మహిపాల్ భూకంపాన్ని పసిగట్టే సిస్మోగ్రాఫ్, ఎలక్ట్రిక్ స్కూల్ బెల్, కాంతి పరావర్తన నియమాలు అండ్ ఇతర సైన్స్ ప్రాజెక్టను విద్యార్థులు తయారుచేసి ప్రదర్శించి సైన్స్ డే ని ఘనంగా నిర్వహించుకోవడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు టి శ్రీకాంత్, శ్రీధర్, నాగజ్యోతి, ముఖిత్ ఉపాధ్యాయులు స్వరూప రాణి, సుష్మ, సిద్ధులు, రాజు, గోపాల్ సుజాత, రవీశ్వర్, శ్రీదేవి, ఇందిరా పాల్గొన్నారు, జెడ్పీహెచ్ఎస్ జలాల్పూర్ ఉపాధ్యాయులు మంజుల, శ్రీనివాస్లు, శ్రీనివాస్ రాజు, రాజ్ కుమార్, ,అశోక్, స్వామి, శ్రీశైలం, లక్ష్మ రెడ్డి, శ్రీనివాసులు పాల్గొన్నారు.

మోటకొండూరు :

జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల మోటకొండూర్‌లో శుక్రవారం రోజున జాతీయ సైన్స్ దినోత్సవం జరుపుకున్నారు. సీవీ రామన్‌కి జాతీయ పురస్కారం వచ్చిన సందర్భంగా సైన్స్ దినోత్సవం ఫిబ్రవరి 28 ప్రతి ఏడాది నిర్వహించడం జరుగుతుంది. పాఠశాలలో విద్యార్థులు సైన్స్‌కు సంబంధించిన ప్రయోగాలు తయారు చేసి ప్రదర్శన చేసారు. అదేవిధంగా సైన్స్‌కు సంభందించిన స్కిట్



విద్యార్థులు ప్రదర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు కలకోట రాజగోపాల్, బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి, మంచాల భవాని, అండాలు, రాజశేఖర్ రెడ్డి, సుధారాణి, గండ మల్ల విశ్వరూపం, నాతి మల్లేశం, ఎండీ ఫరూక్, చోళ్ళేటి శ్రవణ్ కుమార్, శ్రీలత, రమేష్ రేణుక పాల్గొన్నారు.

వలిగొండ :

విద్యార్థులు హేతువాద దృక్పథాన్ని అలవర్చుకోవాలని ఎంఈఓ సుంకోజు భాస్కర్ తెలిపారు. శుక్రవారం స్థానిక మాంటిసోరి ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాలలో జాతీయ సైన్స్ జాతీయ దినోత్సవ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొని ఆయన మాట్లాడుతూ సర్ సీవీ రామన్ ఎఫెక్ట్ ను ఆవిష్కరించిన ఫిబ్రవరి 28 న జాతీయ సైన్స్ దినోత్సవాన్ని జరుపుకుంటారని, సమాజంలో మూఢ నమ్మకాలను పారదోలడానికి సైన్స్ తోడ్పడుతుందని, చిన్న చిన్న ఆలోచనలు కొత్త కొత్త ఆవిష్కరణలకు నాంది పలుకుతాయని పాఠశాలలో ఇలాంటి కార్యక్రమాల వల్ల విద్యార్థుల మనోవికాసం పెరుగుతుందని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు రూపొందించిన పలు సైన్స్ ప్రాజెక్టులను పరిశీలించి వారిని అభినందించారు. గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు.ఇట్టి కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ కొండూరు బాలరాజు,హెడ్ మాస్టర్ థామస్ అబ్రాహాము, డార్లి థామస్, జెరిన్, మను,అనూప్, సాంద్రా పాల్గొన్నారు

ఘనంగా టైలర్స్ డే

నవతెలంగాణ-చౌటుప్పల్

చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలో శుక్రవారం టైలర్స్ డేను ఘనంగా నిర్వహించారు. పట్టణకేంద్రంలోని జాతీయ రహదారిపై టైలర్స్ ప్రదర్శన నిర్వహించారు. కేక్ కట్‌చేసి స్వీట్లు పంపిణీచేశారు. అనంతరం టైలర్స్ అసోసియేషన్ అధ్యక్షులు మార సంగమేశ్వర్ మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం టైలర్స్ షాపులకు ఉచిత కరెంట్ ఇవ్వాలన్నారు. రెడిమేడ్ దుస్తుల రాకతో టైలర్లకు పని లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తంచేశారు. ఉచిత భీమా, హెల్త్ కార్డులు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధానకార్యదర్శి గుంటి వెంకటేశ్వర్లు, గౌరవ అధ్యక్షులు ఆదిమూలం శంకర్, సలహాదారులు కొంగరి కనకయ్య, రాపోలు పరమేశ్, వనమాల దశరథ, బడుగు కృష్ణ, సూర భూమేశ్, కొయ్యడ నర్సింహా, కొక్కు సోమేశ్, సిలివేరు కృష్ణ, కల్లూరి వెంకటేశంగౌడ్, రవి, బాలాజీ, యాదగిరి, గణేశ్, భాస్కర్, మహేశ్, దశరథ, శంకర్ పాల్గొన్నారు.

రామన్నపేట:

టైలర్స్‌డేను పురస్కరించుకొని మండల కేంద్రంలో టైలర్ యూనియన్ ఆధ్వర్యంలో శుక్రవారం యూనియన్ జెండా ఆవిష్కరణను యూనియన్ మండల అధ్యక్షులు సంగిశెట్టి వేణుగోపాల్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సిరిపురం గ్రామ మాజీ సర్పంచ్ అప్పం లక్ష్మీనర్సు, మునిపంపుల మాజీ ఎంపీటీసీ కన్నె కంటి వెంకటేశ్వర చారి, సీనియర్ జిల్లా నాయకులు ఎండి నాసర్, నవ్య టైలర్ మాదాసు నరసన్న, గణేష్ టైలర్ ఏలూరి రవికుమార్, బిట్టు రమేష్, గంజి ఉపేందర్, కూనూరు సుధాకర్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరు ఎం :

టైలర్స్ డే సందర్భంగా మండల కేంద్రంలోని టైలర్సును శుక్రవారం మోత్కూర్ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ ఆదర్శ నంది అవార్డు గ్రహీత గడ్డం దశరథ గౌడ్ శాలువా కప్పి ఘనంగా సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా వృత్తిని నమ్ముకొని ఆర్థిక ఇబ్బందులతో జీవనం సాగిస్తున్న ఈ దర్జీలను ప్రభుత్వం ఆదుకోవాలని వారికి 50 సంవత్సరాలకే వృద్ధాప్య పెన్షన్ ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో మాద నర్సయ్య సాయిని బాబు మురారి శెట్టి అశోక్ రంగస్వామి రంగ శ్రీనివాస్ పాల్గొన్నారు